# ఐక్య ఉపాధ్యాయ

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ అధికార పత్రిక

సంపుటి - 4 సంచిక - 06 కృష్ణా/విజయవాడ జూన్ - 2023 పేజీలు - 36 రూ.20.00




## బడికి పోదాం... పద.. పద..

భుజం పై ఎర్రని జెండా
గుండెల నిండా ... గురి తప్పని అజెండా
పనిలో యంత్రాలను ... ఓడించే అంకితభావం
వయస్సుతో నిమిత్తంలేని చైతన్యం
పరిచయంలో ప్రేమను .... వెదజల్లే పరిమళం
క్రమశిక్షణలో .... సత్యం...శివం... కృష్ణ సుందరం
అమరుడా... ఎడబాటులో ... మీ మరణం అన్నది
అసత్యం .... అప్పుడూ...ఇప్పుడూ...ఎల్లప్పుడూ...
రాష్ట్ర కార్యాలయంలో నీ రూపం
మా కళ్ళముందు కదలాడే సత్యం



# రాష్ట్ర ప్రాతినిధ్యాలు



జెడి సర్వీసెస్‌కు ప్రాతినిధ్యం చేస్తున్న రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎన్.వెంకటేశ్వర్లు, కె.ఎస్.ఎస్.ప్రసాద్



కెజిబివి సమస్యలపై పిడిఎఫ్ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు, యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు



విద్యాశాఖ మంత్రితో ఫ్యాప్టో రాష్ట్ర నాయకత్వం



ఏపిఎంఎస్‌టిఎఫ్ ప్రాతినిధ్యం కో-కన్వీనర్ ఎస్.బాలాజీ, యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు

# ఎస్‌టిఎఫ్ఐ జాతీయ కౌన్సిల్ సమావేశాలు - రిపోర్టు




రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.కుసుమకుమారి




రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మిరాజా

# దాచూరి రామిరెడ్డి గారి స్మారకోపన్యాసం




పిడిఎఫ్ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు



పిడిఎఫ్ మాజీ ఎమ్మెల్సీ వి.బాలసుబ్రహ్మణ్యం



యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు



యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కె.ఎస్.ఎస్.ప్రసాద్

ఐక్యఉపాధ్యాయ

విద్యా విషయక మాసపత్రిక

సంపాదక వర్గం

ఎన్.కుమార్ రాజా

ప్రధాన సంపాదకులు

సంపాదకవర్గ సభ్యులు

కె.ఎస్.ఎస్.ప్రసాద్

నక్కా వెంకటేశ్వర్లు


ఈ సంచికలో...


| | |
|---|---|
| ఎస్‌టిఎఫ్ఐ జాతీయ కౌన్సిల్ సమావేశాలు | - 04 |
| భారత దేశ చరిత్రను శాస్త్రీయ దృక్పథంలో... | - 05 |
| కెజిబివి సిబ్బంది సమస్యల పరిష్కారంలో... | - 06 |
| విద్యారంగ వినాశకర విధానాలపై... | - 07 |
| మార్పు రావాలంటే... | - 09 |
| విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు | - 10 |
| పదవ తరగతి-2023 పరీక్షా ఫలితాలు... | - 11 |
| ఉద్యమ పోరాట యోధుడు.... | - 12 |
| యుటియఫ్ ప్రాతినిధ్యాలు | - 13 |
| మహిళా చైతన్య సదస్సు | - 15 |
| ప్రజాతంత్ర హక్కులని కాపాడుకుందాం | - 16 |
| జిల్లాల ప్రాతినిధ్యాలు | - 17 |
| దాచూరి వర్ధంతి సభ | - 18 |
| ప్రశ్నోత్తరాలు | - 19 |
| శిక్షణా తరగతులు | - 20 |
| ప్రభుత్వ ఉత్తర్వులు | - 22 |



| | | |
|---|---|---|
| 5 సం॥ చందా | : | ` 850-00 |
| 2 సం॥ చందా | : | ` 375-00 |
| సం॥ చందా | : | ` 200-00 |

**Union Bank Online**
**A/c No. 346402010025027**
**IFSC Code : UBIN0534641**



ఐక్యఉపాధ్యాయ

యుటియఫ్ ఆఫీస్, పాలపర్తివారి వీధి

గవర్నర్‌పేట, విజయవాడ-520002

Ph.No. : 0866-2973763

MobileNo. : 9494112533

Website : www.aputf.org

E-mail : ikyopadhyaya1975@gmail.com


# విద్యారంగ సవాళ్ళను అధిగమిద్దాం

రాష్ట్రంలో జూన్ 12 నుండి పాఠశాలలు పున:ప్రారంభం కానున్నాయి. పాఠశాల విద్య సంస్కరణల రూపంలో ఈ నూతన విద్యా సంవత్సరంలోను సరికొత్త సవాళ్ళు ఎదురు కానున్నాయి. నూతన విద్యా విధానం పేరుతో రాష్ట్ర ప్రభుత్వం 6 రకాల స్కూళ్ళను ఇప్పటికే ప్రకటించింది. గత సంవత్సరం 1 కి.మీ. పరిధిలోని 5000పైగా ప్రాథమిక పాఠశాలల్లోని 3-5 తరగతులను హైస్కూళ్ళలో విలీనం చేసారు. మరికొన్నింటిని ఈ విద్యా సంవత్సరంలో విలీనం చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేసారు. దీనితో ఇప్పడున్న పలు ప్రాథమిక పాఠశాలలు కనుమరుగై ఫౌండేషన్ పాఠశాలలు ఏర్పడనున్నాయి.

క్షేత్రస్థాయిలో విలీన పాఠశాలల్లో వసతులలేమి కొట్టోచ్చినట్లు కన్పిస్తున్నాయి. పలు విలీన ఉన్నత పాఠశాలల్లో విలీనం అయిన తరగతులకు తరగతి గదులు నేటికి అందుబాటులోకి రాలేదు. విద్యా సంవత్సరం ఆరంభానికే రెండవ దశ పనులు పూర్తిచేసి విలీన పాఠశాలలకు సౌకర్యాలు కల్పిస్తామని చెప్పినా ఆచరణలో నేటికి ఆ పనులు పూర్తి కాకుండానే పాఠశాలలు పున:ప్రారంభం కానున్నాయి. ప్రాథమిక పాఠశాలల నుండి 3-5 తరగతులను తరలించిన తర్వాత అవి మరింత చిన్న ఫౌండేషన్ పాఠశాలలుగా మారాయి. వాటిలో ఎన్‌రోల్‌మెంట్ పెరగకపోతే అవి క్రమేపి కనుమరుగయ్యే ప్రమాదమూ లేకపోలేదు. ఇప్పటికే అవి ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మిగిలాయి.

పాఠశాలల్లో ఉపాధ్యాయుల సంఖ్య కుదించడానికి సెక్షన్ల విభజనలో కొత్త మార్గదర్శకాలను ప్రవేశ పెట్టి విద్యార్థుల సంఖ్య ఆధారంగా వర్క్‌అడ్జస్ట్‌మెంట్ పేరుతో ఉపాధ్యాయ పోస్టులు మిగులుగా చూపించారు. నూతన మండల విద్యాశాఖాధికారులు, ఉప విద్యాశాఖాధికారులు పోస్టులు ఏర్పాటు పేరుతో ప్రస్తుతం ఉన్న ఎస్‌జిటి పోస్టులు రద్దు ప్రతిపాదనలు సిద్ధం చేసారు. పాఠశాలల విలీనంతో భారీగా పదోన్నతులు ప్రకటించి సబ్జెక్టు టీచర్ అలవెన్స్ పేరుతో తాత్కాలిక పదోన్నతులు ఇచ్చి వాటిని రద్దు చేసారు. ఇప్పడు పదోన్నతులకు విల్లింగ్, అన్‌విల్లింగ్ పేరుతో జాబితాలు రూపొందించి పదోన్నతులు నిర్వహించనున్నారు.

జూనియర్ కళాశాలలు లేని మండలాల్లో, హైస్కూళ్ళలో ప్లస్ టు తరగతులు ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే ప్లస్ టు తరగతుల నిర్వహణకు అవసరమయిన తరగతి గదులు, ల్యాబ్స్ పూర్తిస్థాయి ఏర్పాటు లేకుండానే ఈ విద్యా సంవత్సరం తరగతుల నిర్వహణకు రంగం సిద్ధం అయింది. జూనియర్ లెక్చరర్ల పదోన్నతులకు బదులుగా ప్లస్ టు పాఠశాలల్లో తాత్కాలిక పిజిటి పదోన్నతులు కల్పించారు.

గత సంవత్సరం వివిధ రాకల యాప్స్ పేరుతో బోధనేతర పనులు అప్పగించడంతో ఉపాధ్యాయులు తీవ్ర ఒత్తిళ్ళకు గురి అయ్యారు. అయినప్పటికీ ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవాలనే తపనతో తమ శక్తి సామర్థ్యాలను వినియోగించి ప్రభుత్వ పాఠశాలల్లో గతంలోకంటే మెరుగైన ఫలితాలు ఎస్ఎస్‌సి పరీక్షల్లో సాధించారు. ఈ విద్యా సంవత్సరం అయిన ఈ యాప్స్ నిర్వహణ నుండి ఉపాధ్యాయులను మినహాయించాలి.

ఈ విద్యారంగ సవాళ్ళను అధిగమించేందుకు విద్యాహక్కు చట్టం అమలు అయ్యేలా చూడాలి. విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రభుత్వ పాఠశాలలకు కావలసిన సౌకర్యాలు రాబట్టడానికి అవసరమైన చైతన్యం కలిగించాలి. పాఠశాల పున:ప్రారంభం నాటికే పూర్తి స్థాయిలో పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, యూనిఫారమ్ అందేలా చూడాలి. సర్వీసు రూల్సు సమస్యను పరిష్కరించి పర్యవేక్ష ణాధికారుల నియామకాలు శాశ్వత ప్రాతిపదికన జరిపించుకోవాలి. పాఠశాల విద్యారంగంలో వున్న ఖాళీలు శాశ్వత పదోన్నతులు, నియామకాల ద్వారా భర్తీ చేయించుకోవాలి.

పేద పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలనే పట్టుదల, అంకితభావం ఉపాధ్యాయుల్లో మరింత పెరగాలి. తల్లిదండ్రులతో సత్సంబంధాలు ఏర్పరచుకొని, వారిని చైతన్యపరచి, ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవడానికి సామాజిక బాధ్యతగా కృషి చేద్దాం. ☯

PRINTED AND PUBLISHED BY **POKKIREDDI BABU REDDY**, ON BEHALF OF A. P.UNITED TEACHERS FEDERATION, PRINTED AT PRAJASAKTI PRINTERS&PUBLISHERS PVT LTD, D.NO.27-30-4, AKULAVARI STREET, GOVERNERPET, VIJAYAWADA- 520002, KRISHNA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT A. P.UNITED TEACHERS FEDERATION, 27-31-11, PALAPARTHIVARI VEEDHI, GOVERNERPET, VIJAYAWADA.520002, KRISHNA DISTRICT, ANDHRA PRADESH. **EDITOR : N. KUMAR RAJA**

## ఎస్‌టిఎఫ్ఐ జాతీయ కౌన్సిల్ సమావేశాలు

# సిపిఎస్, ఎన్ఈపి లను రద్దు చేయాలని కోరుతూ దేశవ్యాప్త ఉద్యమాలు - ఎస్.టి.ఎఫ్.ఐ. పిలుపు




2004 నుండి అమల్లో ఉన్న సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని, విద్యను వ్యాపారమయం చేసే జాతీయ విద్యా విధానం 2020 ఉపసంహరించుకోవాలని దేశవ్యాపితంగా కార్యక్రమాలు చేయాలని స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పిలుపునిచ్చింది. 2023 మే 10, 11 తేదీలలో కేరళ రాష్ట్రంలోని తిరువనంతపురంలో కేరళ స్టేట్ టీచర్స్ అసోసియేషన్ (కెఎస్‌టిఏ) రాష్ట్ర కార్యాలయంలో జాతీయ స్థాయి కౌన్సిల్ సమావేశాలు జరిగాయి.

ఈ సందర్భంగా దేశంలో అమలు చేస్తున్న విద్యారంగ సంస్కరణలు, సిపిఎస్ రద్దు అంశంపై విస్తృతస్థాయిలో చర్చలు జరిగాయి. కరోనా సమయంలో పార్లమెంట్ లో చట్టం చేయకుండానే, కేంద్ర క్యాబినెట్ ఆమోదంతో దేశ భవిష్యత్తును నిర్ధారించే విద్యారంగంలో సంస్కరణలను కేంద్ర ప్రభుత్వం తీసుకురావటాన్ని అన్ని రాష్ట్రాల ఉపాధ్యాయ సంఘాలు, ఉపాధ్యాయులు వ్యతిరేకిస్తున్నారని, విద్యను వ్యాపారమయం చేసి, విద్యలో మతతత్వ ధోరణి ప్రవేశపెట్టే వైఖరిని విద్య రంగ శ్రేయోభిలాషులు, ప్రజాతంత్ర వాదులు ఖండించాలని కోరారు.

2004 నుంచి అమల్లో ఉన్న సిపిఎస్ విధానం రద్దు చేయాలని, ఇప్పటికే అన్ని రాష్ట్రాలలో ఉద్యమాలు చేస్తున్నారని, ఆ ఉద్యమాలు ఫలితంగా కొన్ని రాష్ట్రాల్లో సిపిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తున్నారని, కానీ కొన్ని రాష్ట్రాలు ఇప్పటికీ పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించకుండా ఉద్యోగ ఉపాధ్యాయుల హక్కులను కాలరాస్తున్నారని విమర్శించారు. వెంటనే పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. అభ్యుదయమైన వాస్తవకరమైన పాఠ్యాంశాలను తొలగిస్తూ ఎన్సీఈఆర్టీ చేస్తున్నటు వంటి ప్రయత్నాన్ని విరమించుకోవాలని, నిరూపణకు నిలబడిన వాస్తవ చరిత్రని కొనసాగించాలని ఈ కౌన్సిల్ డిమాండ్ చేసింది. జీవుల పుట్టుక పరిణామానికి సంబంధించి డార్విన్ పరిణామ సిద్ధాంతాన్ని, ఆవర్తన పట్టికలను, గాంధీ జీవిత చరిత్ర ,భగత్ సింగ్ పోరాట పటిమను తొలగించి, ఆశాస్త్రియ అంశాలు పాఠ్యాంశాల్లో చొప్పించడాన్ని పూర్తిస్థాయిలో వ్యతిరేకించాలని కౌన్సిల్ పిలుపు నిచ్చింది. ప్రశ్నించే తత్వాన్ని చంపేస్తూ, రాజ్యాంగం ఇచ్చిన ప్రజాతంత్ర హక్కుల్ని కాలరాస్తూ అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వాల వైఖరిని కూడా ప్రజలలోకి తీసుకెళ్లి చర్చించాలని, ఈ దేశంలో ఉన్న రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని పిలుపు నిచ్చింది. దేశంలో మహిళ మల్లయోధులపై జరిగిన దాడిని ఖండిస్తూ తీర్మానాన్ని ఆమోదించింది.

ఉపాధ్యాయులు ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి దేశవ్యాప్త ఆందోళనకి ఎస్టీఎఫ్ఐ పిలుపునిచ్చింది. దీనిలో భాగంగా

- **అన్ని స్థాయిల్లోనూ జూన్ జూలై నెలలో సెమినార్లు సమావేశాలు నిర్వహించాలి.**
- **స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ స్థాపన దినోత్సవం ఆగస్టు 12న 24 గం.ల నిరాహారదీక్ష జిల్లా, తాలూకా స్థాయిలో నిర్వహించాలి.**
- **2023 నవంబరు 3 తేదీన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులను కలుపుకొని "ఛలోఢిల్లీ" చేయాలని పిలుపునిచ్చింది.**

ఈ కార్యక్రమాల విజయవంతానికి కలిసివచ్చే ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో పాటు జనవిజ్ఞాన వేదిక, ఎస్ఎఫ్ఐ, అంగన్‌వాడీ, అలాగే మిగిలిన ప్రజాతంత్ర ప్రజా సంఘాలను ఆహ్వానించి ఐక్యంగా ఈ కార్యక్రమాలన్నీ విజయవంతం చేయాలని పిలుపునిచ్చింది.

రెండు రోజులు జరిగిన కౌన్సిల్ సమావేశాలలో ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవడం, ప్రజాతంత్ర హక్కులని పరిరక్షించుకోవడం, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించుకోవటం, అశాస్త్రీయ అంశాలను పాఠ్యాంశాలలో చొప్పించకుండా చూడటం, మతతత్వ భావాల స్థానంలో శాస్త్రీయ ఆలోచనలు పెంపొందించేటట్లు కృషి చేయడం ప్రధాన కర్తవ్యాలుగా ఎస్‌టిఎఫ్ఐ రాబోవు రోజుల్లో పని చేయాలని తీర్మానించుకొంది. ఈ కర్తవ్యాల్ని అమలు చేయడానికి యుటిఎఫ్ శ్రేణులన్నీ కృషి చేయాలని కోరుతున్నాం కేరళలో జరిగిన ఎస్‌టిఎఫ్ఐ జాతీయ కౌన్సిల్ సమావేశాలకు మన యుటిఎఫ్ నుండి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. వెంకటేశ్వర్లు, సహాధ్యక్షులు ఎ.ఎన్.కుసుమ కుమారి, కోశాధికారి బి.గోపి మూర్తి, రాష్ట్ర కార్యదర్శులు బి.లక్ష్మీ రాజా, ఎన్.నాగమణి, ఎస్.ఎస్. నాయుడు హాజరయ్యారు. అత్యంత విజయవంతంగా రెండు రోజుల పాటు ఈ కౌన్సిల్ సమావేశాలు జరిగాయి.

అమరజీవి దాచూరి రామిరెడ్డి స్మారకోపన్యాసం

# భారతదేశ చరిత్రను శాస్త్రీయ దృక్పథంలో అర్థం చేసుకోవాలి




భారత దేశ చరిత్ర ను మాతృత్వ భావనతో, విద్వేష ఆలోచనతో అవగాహన చేసుకోవడం సరి కాదని, శాస్త్రీయ దృక్పథంతో అర్థం చేసుకోవాలని ప్రముఖ చరిత్ర కారులు డా॥కొప్పర్తి వెంకటరమణ మూర్తి తెలిపారు.

ఉపాధ్యాయ ఉద్యమ నాయకులు అమరజీవి దాచూరి రామిరెడ్డి 7వ స్మారక ఉపన్యాసం మే 14న యుటియఫ్ ఆధ్వర్యంలో ఎస్.వి మెడికల్ కాలేజీ, భువన విజయం ఆడిటోరియం, తిరుపతిలో జరిగినది.

ఈ సభకు యు.టి.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా భారత దేశ చరిత్ర – లౌకిక దృక్పథం అనే విషయంపై స్మారక ఉపన్యాసం చేసిన డా॥ కొప్పర్తి మాట్లాడుతూ మతాన్ని రాజకీయ ప్రయోజనం కోసం వాడాలని చూసే మతతత్వ భావనను దేశ ప్రజలు వ్యతిరేకించాలని తెలిపారు. మతతత్వాన్ని వ్యతిరేకించే వారిని మతంని వ్యతిరేకించే వారుగా చిత్రీకరించే తప్పుడు ప్రచారాన్ని అర్థం చేసుకోవాలని కోరారు. మధ్య యుగాల చరిత్ర విధ్వంస చరిత్ర కాదని, దేశ సాంస్కృతిక సమైక్యత జరిగిన కాలమని సోదాహరణంగా వివరించారు.

హస్త కళా నైపుణ్యం అభివృద్ధి చెందిన కాలాన్ని విధ్వంస కాలం అని ఎలా అనగలమని ప్రశ్నించారు. బ్రిటిష్ వారు తప్ప మరే విదేశీయులు భారత దేశంలో లేరని శాస్త్రీయ, చారిత్రక ఆధారాలతో సహా నిరూపించబడిందని తెలిపారు.

ఈ శాస్త్రీయ ఆధారాలను కాదని అవాస్తవ అంశాలను చరిత్ర అని చెప్పే వారి నిజస్వరూపాన్ని శాస్త్రీయ దృక్పథంతో, లౌకిక వాదంతో అర్థం చేసుకోవాలని కోరారు.

ప్రస్తుతాన్ని- గతాన్ని అర్థం చేసుకోకుండా చరిత్ర పాఠాలను పాఠ్యాంశాల నుండి తొలగించడం అన్యాయమని విమర్శించారు. ఈ దేశ మూలవాసులు ఆస్ట్రాయిడ్స్ అని, ద్రవిడులు, ఆర్యులు వంటి వివిధ జాతులు బయటనుండే వ్యవహారంతో వచ్చారనడానికి శాస్త్రీయ ఆధారాలు ఉన్నాయని తెలిపారు. వాస్తవ చరిత్రను ఉపాధ్యాయులు అధ్యయనం చేయాలని కోరారు. వైవిధ్యం ఉన్న సమాజంలో ఒకే రకంగా ఉండాలని కోరడం సరికాదని తెలిపారు. వాస్తవాలు పవిత్రమైనవని వాటిని కాపాడు కోవాలని కోరారు.

మాజీ శాసనమండలి సభ్యులు విఠపు బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ ఉపాధ్యాయ ఉద్యమాన్ని, సంఘాన్ని నిర్మించిన మహోన్నత వ్యక్తి దాచూరి రామిరెడ్డి అని తెలిపారు. ఉపాధ్యాయుల సంక్షేమం కోసం ప్రభుత్వ విద్యారంగ వికాసం కోసం తన జీవితాన్ని మొత్తం త్యాగం చేసిన రామిరెడ్డిని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. రామిరెడ్డిగారు ముందు చూపు ఉన్న దార్శనికుడని తెలిపారు. ఉపాధ్యాయ సమస్యల పోరాటంతో పాటు, బాధ్యతల విషయంలో నిక్కచ్చిగా ఉండే వారిని తెలిపారు.

ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ ఎన్.సి.ఇ.అర్.టి ముద్రించిన పుస్తకాలలో మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ చరిత్రను, జమ్మూ కాశ్మీర్‌లో ఉన్న 370 ఆర్టికల్ ప్రాధాన్యత మహాత్మా గాంధీ హత్య వంటి అంశాలను తొలగించడం వాస్తవ చరిత్రను పక్కన పడేయడమేనని విమర్శించారు. గాంధీని హత్య చేసిన నాథూరాం గాడ్సే, గుజరాత్ అల్లర్ల లో చనిపోయిన వారి గురించిన చరిత్రను తొలగించడం ద్వారా చరిత్రపై దాడి చేసే భావజాలంను ముందుకు తీసుకురావడానికి చేసే ప్రయత్నం అని విమర్శించారు. వాస్తవ చరిత్రను విద్యార్థులకు బోధించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులు తీసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎస్ ప్రసాద్, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొమ్మోజు శ్రీనివాసరావు, సహాధ్యక్షులు ఏ ఎన్ కుసుమకుమారి, రాష్ట్ర కార్యదర్శులు ఎస్ ఎస్ నాయుడు, టి. రఘుపతి రెడ్డి, ఎన్.నవకోటేశ్వర రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.శ్రీదేవి, తిరుపతి, చిత్తూరు, నెల్లూరు జిల్లాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాజశేఖర్, ముత్యాల రెడ్డి, సోమశేఖర్ నాయుడు, జివి రమణ, వివి శేషులు, చలపతి శర్మ, హరిప్రసాద్, జాబీర్ భాష, మహేష్ బాబు,

యుటియఫ్ నాయకులు దేవరాల నిర్మల, బండి మధు సూదన రెడ్డి, దండు రామచంద్రయ్య, సూర్యప్రకాష్, వెంకటకృష్ణ, విజయకుమార్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కెజిబివి సమస్యల పరిష్కారంలో యుటియఫ్

కస్తూరిభా గాంధీ బాలికా విద్యాలయాలు 2005 సం॥లో ప్రారంభమయ్యాయి. ప్రారంభం అయిన నాటి నుండి కెజిబివి పాఠశాలల్లో పనిచేస్తున్న సిఆర్‌టిలు, సిబ్బంది సమస్యలు కోకొల్లలు. భద్రతలేని ఉద్యోగులుగా ఉండేవారు. యుటియఫ్, కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ యూనియన్‌లు చేసిన అనేక పోరాటాలు, ప్రాతినిధ్యాల వలన కొన్ని సమస్యలను పరిష్కరించుకోవడం జరిగింది. మినిమమ్ టైంస్కేలు (ఎంటిఎస్) వేతనాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయలేదు. అధికారంలోనికి రాగానే కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తామని ఇచ్చిన హామీని అమలు చేయలేదు. వెట్టిచాకిరీ, పనిభారం, 51 ఉత్తర్వులను అమలు చేయకపోవడంతోవారు నిరంతరం ఆందోళనకు గురవుతున్నారు.

కెజిబివి సమస్యల పరిష్కారంలో యుటియఫ్ కీలక పాత్ర పోషించింది. పిడిఫ్ ఎమ్మెల్సీల సహకారంతో పలు సమస్యలు పరిష్కరించుకోవడం జరిగింది.

2014 వ సంవత్సరంలో ప్రతి సంవత్సరం రాత పరీక్షపెట్టి రెన్యువల్ చేస్తామనే ప్రభుత్వ ఉత్తర్వులను రద్దు చేయాలని కలెక్టర్ కార్యాలయాలు ముట్టడి నిర్వహించడం జరిగింది. పిడిఎఫ్ ఎమ్మెల్సీ విటపు బాల సుబ్రమణ్యం ప్రాతినిధ్యంతో ఆ ఉత్తర్వులను రద్దు చేసారు. ప్రత్యేక అధికారిణులను (ఎస్.ఓ) తొలగించి రిటైర్ అయిన డిఇఓలకు బాధ్యతలు ఇవ్వాలని ప్రభుత్వం పెట్టిన ఫైలును ప్రతిఘటించి అడ్డుకోవడం జరిగింది. 2016 విద్యాసంవత్సరం మధ్యలో బదిలీల ఉత్తర్వులను విడుదల చేసింది. కెజిబివి టీచర్లు అంగీకరించకపోవడంతో ఉత్తర్వులను పోరాటం ద్వారా రద్దు చేయించగలిగాము.



**కె.విజయగౌరి**
రాష్ట్ర కార్యవర్గ సభ్యులు

2017 ఫిబ్రవరి 6న యుటియఫ్ నాయకత్వం, పిడిఎఫ్ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావులు కలిసి 18 సమస్యలపై వినతిపత్రం అందచేసాము. వేతనాలు పెంపు, సమాన, ఉద్యోగభద్రత, వేతనంతో కుండిన ప్రసూతి సెలవు, పనిగంటలు, పనిభారం తగ్గించాలని, బాలికల ఎన్‌రోల్‌మెంటు సందర్భంగా.. వాహనాలకు, ఇతరత్రా అయే ఖర్చులను చెల్లించాలని, పిఇటిల వేతన వ్యతాసాలను సరిచేయాలని, వార్డెన్లను నియమించాలని, సాధారణ సెలవులు, ఆప్షనల్- సెలవులను రెగ్యులర్ టీచర్ల వలె అమలు చేయాలని, మెడికల్ లీవు వేతనంతో కూడిన శెలవు మంజూరు చేయాలని, ప్రసూతి సెలవు పెంపుదల చేయాలని ఎస్.పి.డి.తో పలుమార్లు ప్రాతినిధ్యం చేయడంతోబాటు చర్చించాము.

2017 విద్యాసంవత్సరంలో కె.జి.బి.వి. పాఠశాలల్లో 10వతరగతితో సబ్జెక్టులలో ఫలితాలు తగ్గినందుకుగాను 19 మంది ఎస్.ఓ.లను 47 మంది సి.ఆర్.టి. లను విధుల నుండి తొలగించినపుడు ఎస్.పి.డి. కార్యాలయం వద్ద ఆ నిర్ణయానికి వ్యతిరేకంగా 15.05.2017నాడు సామూహిక ధర్నా నిర్వహించడం, పిడిఎఫ్ ఎమ్మెల్సీలు ప్రాతినిధ్యాలు కారణంగా జూలైలో వారిని మరల విధులలోనికి తీసుకోవడం. జరిగింది. ఇది గొప్ప విజయం.

రాష్ట్రంలో 352 కెజిబివి పాఠశాలల్లో 3168 సిఆర్‌టిలు, 1300 గెస్ట్ టీచర్లు, 2000పైగా నాన్‌టీచింగ్ సిబ్బంది పనిచేస్తున్నారు. వీరందరికీ మినిమమ్ టైంస్కేల్ ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఆచరణలోకి 23% మాత్రమే పెంచింది. ఫలితంగా ఎవరికీ మినిమమ్ టైంస్కేలు వర్తించలేదు. కనీస అవసరాల సాధనకు మినిమమ్ టైమ్‌స్కేలు అమలు, వేతనాలతో కూడిన మెడికల్ లీవ్, రెగ్యులర్ వార్డెన్‌ల నియామకం, పిఎఫ్ సౌకర్యం, పాఠశాలల్లో రాత్రిపూట డ్యూటీలో ఉన్న సిబ్బందికి క్వార్టర్ సౌకర్యం, రెగ్యులర్ పాఠశాలల్లో లాగా ఆప్షనల్, లోకల్ హాలీడేస్ సౌకర్యాల కొరకు ఎదురుచూస్తున్నారు.

కెజిబివిలో పనిచేస్తున్న గెస్ట్ అధ్యాపకులను యధాతథంగా కొనసాగించాలని, వారందరిని రెన్యువల్ చేయాలని, కెజిబివిలో పనిచేస్తున్న ఇంగ్లీషు, తెలుగు పిజిటిలను తొలగించరాదని వారి సేవలను తిరిగి కొనసాగించే విధంగా తగు ఉత్తర్వులు ఇవ్వాలని, కెజిబివిలలో సిబ్బందిని నియమించడానికి ప్రస్తుతం నోటిఫికేషన్ ఇచ్చారని, కొత్తవారిని నియమించేలోపే ప్రస్తుతం పనిచేస్తున్న సిబ్బందిని రిక్వెస్టు బదిలీలు చేయాలని, అలాగే కెజిబివిలో ప్రస్తుతం పనిచేస్తున్న సిబ్బంది అందరికీ మినిమమ్ టైమ్ స్కేల్ వర్తిస్తూ ఉత్తర్వులు ఇవ్వాలని కోరుతున్నారు. ఈ సమస్యలపై ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ కెజిబివి టీచర్లకు వారి సమస్యల పరిష్కారానికి అండగా నిలవడమేగాక, పోరాటాలకు సైతం తోడుగా నిలుస్తుంది.

## పాఠకులకు గమనిక

**సంపాదకవర్గంమెయిల్ :** ikyopadhyaya1975@gmail.com లేదా లేఖల ద్వారా ప్రశ్నలు పంపేవారు వారి పేరు, గ్రామం, జిల్లా పేరు, ఫోన్ నంబరు, ఐక్యఉపాధ్యాయ చందా నంబరు తప్పనిసరిగా వ్రాయాలి.

ప్రశ్నలు సూటిగా, స్పష్టంగా ఉండాలి. జిఓ/మెమో కాపీలు కావలసిన వారు సంబంధిత జిల్లాలలో యుటియఫ్ కార్యాలయాలను లేదా బాధ్యులను సంప్రదించాలి. పత్రికా కార్యాలయం నుండి జిఓ / మెమో కాపీలు పంపుటకు వీలుకాదు

**- సంపాదకవర్గం**

# విద్యారంగ వినాశకర విధానాలపై పోరాటాన్ని జయప్రదం చేయండి



కె.ఎస్.ఎస్.ప్రసాద్
UTF రాష్ట్ర ప్రధానకార్యదర్శి

రాష్ట్ర ప్రభుత్వ విధానాలు ప్రభుత్వ విద్యారంగాన్ని అస్తవ్యస్తం చేస్తున్నాయి. నాణ్యమైన విద్యనందించేలా ప్రభుత్త బడులను తీర్చి దిద్దుతామని, ఇంగ్లీషు మీడియం చదువులు చెప్పించడం ద్వారా ప్రపంచంలో ఎక్కడైనా పోటీ పడగలిగే సత్తా విద్యార్థులకు కల్పిస్తామన్నది ముఖ్యమంత్రి హామీ. అమ్మఒడి, నాడు-నేడు, గోరుముద్ద పథకాలు పటిష్టంగా అమలు చేస్తున్నందనే ప్రభుత్వ పాఠశాలల్లో చేరే విద్యార్థుల సంఖ్య పెరుగుతున్నదని, గత ప్రభుత్వాలేవీ ఇటువంటి చర్యలు తీసుకోలేదని ఒకవైపు చెప్పుకుంటూనే, సంస్కరణల పేరుతో ప్రభుత్వ విద్యారంగాన్ని నాశనం చేసే చర్యలు చేపట్టింది. ప్రభుత్వ విధానం పేరుతో విద్యాశాఖ తీసుకుంటున్న నిర్ణయాలు అందరినీ ఆందోళనకు గురి చేస్తున్నాయి.

పాఠశాలల్లో 1 నుండి 8 తరగతుల వరకు ఇంగ్లీషు మీడియంలోనే బోధన చేయాలని విద్యాశాఖ ఉత్తర్వులు ఇచ్చింది. రానున్న కాలంలో 10వ తరగతి వరకు ఇంగ్లీషు మీడియంలోనే బోధన చేయాలంటున్నారు. ఇంగ్లీషు మీడియంతోబాటు తెలుగు మీడియంలో కూడా విద్యార్థులకు చదువుకునే అవకాశం ఉండాలని తల్లిదండ్రులు, విద్యారంగ శ్రేయోభిలాషులు కోర్టుకు వెళ్లారు. కాగా, విద్యార్థులు తమకు ఇష్టమైన మీడియంలో చదువుకునే అవకాశం కల్పించామని, అందుకే తెలుగు, ఇంగ్లీషు రెండు భాషల్లోనూ పాఠ్యాంశాలు ముద్రించామంటూ కోర్టుకు చెబుతున్నారు. పరీక్షాపత్రాలు సైతం రెండు మీడియంలలో ముద్రిస్తున్నారు. ఇంతకూ విద్యార్థులు ఏ మీడియంలో చదువుకుంటున్నారు? వారికి ఉపాధ్యాయులు ఏ మీడియంలో బోధిస్తున్నారు? అంటే ప్రశ్నార్థకమే.

నాణ్యమైన విద్య కోసం 3వ తరగతి నుండి స్కూలు అసిస్టెంట్లతో పాఠాలు చెప్పిస్తామని ముఖ్యమంత్రి హామీ అమలు కోసం 3,4,5 తరగతులను హైస్కూళ్లకు తరలించాలని విద్యాశాఖ నిర్ణయం. ఇది సరైన నిర్ణయం కాదని ఉపాధ్యాయ సంఘాలు, మేధావులు మొత్తుకున్నా, తాము తీసుకున్న నిర్ణయమే గొప్పదంటూ అమలుకు పోయారు. కాని తల్లిదండ్రుల నుండి వ్యతిరేకత రావడంతో 1 కి.మీ. పరిధిలో పాఠశాలల నుండి మాత్రమే విలీనానికి పరిమిత మయ్యారు. విద్యాశాఖ అనాలోచిత చర్యల ఫలితంగా 3 అంచెలుగా ఉన్న విద్యా వ్యవస్థ 6 అంచెలకు మారింది. ఇది పాఠశాల విద్యారంగానికి ఏ విధంగా ప్రయోజనకరమో ప్రభుత్వమే చెప్పాలి.

విద్యాహక్కు చట్టం ప్రకారం ఉపాధ్యాయ, విద్యార్థి నిష్పత్తికి అనుగుణంగా ఉపాధ్యాయుల సర్దుబాటు పేరుతో జిఓ 117 తీసుకు వచ్చారు. ఉపాధ్యాయుల కేటాయింపులో మార్గదర్శకాలను మార్పుచేసారు. ప్రతీ ప్రాథమిక పాఠశాలలో కనీసం ఇద్దరు ఉపాధ్యాయులుండాలనే నిబంధనకు తూట్లు పొడిచారు. 21పై బడి ఉంటేనే రెండవ ఉపాధ్యాయుని కేటాయించారు. ఫలితంగా రాష్ట్రంలో 17,000 పాఠశాలలు ఒక్క ఉపాధ్యాయునితో, మరో 9,000 పాఠశాలలు ఇద్దరితో సరిపెట్టుకోవాల్సిన పరిస్థితి. అంటే కేవలం 8,000 పాఠశాలల్లో మాత్రమే ఉపాధ్యాయులుండే స్థితి.

98పైబడి విద్యార్థులున్న యూపి పాఠశాలల్లోనే స్కూలు అసిస్టెంట్లను నియమించాలని, లేకుంటే ఎస్‌జిటిలనే కేటాయించాలని మరో నిర్ణయం. అంటే విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉంటేనే స్కూల్ అసిస్టెంట్లతోనే విద్యాబోధన చేయిస్తారు. లేకుంటే ఎస్‌జిటిలు పాఠాలు చెబుతారు. ఈ ద్వంద్వ ప్రమాణాలు మరే రాష్ట్రంలోనూ కానరావు.

వీటన్నిటి అర్థం క్రమేసీ పాఠశాలలను కుదించడంగాక మరేమిటి? విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి బదులు కుదించి, నాశనం చేయడం ద్వారా ప్రభుత్వ బాధ్యత నుండి తప్పించుకోవడమే దీని లక్ష్యం. అందుకే ఒక ప్రక్క ప్రజాకర్షక పథకాలు అమలు చేస్తూనే మరోవైపు ప్రవేటు రంగాన్ని ప్రోత్సహిస్తున్నారు. దీనికోసమే, ప్రవేటు పాఠశాలల్లో 25% సీట్లు పేద, బలహీన తరగతుల విద్యార్థులకు కేటాయించారు.

మరోవైపు పలు రకాల యాప్‌లతో ఉపాధ్యాయులను బోధనకు దూరం చేస్తున్నారు. అటెండెన్స్‌లు, మార్కులు, మధ్యాహ్న భోజన పథకం, టాయిలెట్లు, జగనన్న విద్యా కిట్లతో బాటు విద్యాశాఖకు ఏ సమాచారం కావాలన్నా దానికో యాప్ తయారు చేస్తున్నారు. దీంతో ఉపాధ్యాయులు తమ సమయాన్నంతా సమాచారం నింపడానికి వెచ్చించాల్సిన పరిస్థితి. పాఠశాల అభివృద్ధికి తాము ఎన్ని చర్యలు తీసుకున్నా ఉపాధ్యాయులు బోధించకపోవడం వల్ల చదువులు రావడం లేదని తప్పంతా ఉపాధ్యాయులపై నెడుతున్నారు. విద్యా శాఖ ముఖ్యకార్యదర్శి పర్యవేక్షణ పేరుతో అధికారులను ఉపాధ్యాయులపైకి ఉసికొల్పారు. ఏ చిన్న లోటు కన్పించినా ఉపాధ్యాయులనే బాధ్యులను చేసి సస్పెండ్ చేయడం, ఇంక్రిమెంట్లు కోత విధించడం వంటి చర్యల ద్వారా ఉపాధ్యాయులను ఆందోళనకు గురిచేస్తున్నారు. అంతేకాక సెలవుల్లో సైతం పగలు, రాత్రి తేడా లేకుండా విద్యార్థుల ఇళ్లను సందర్శించడం, గత సంవత్సరం వారు వ్రాసిన నోట్ బుక్‌లను పరిశీలించడం, ఏవైనా కొద్దిపాటి లోటు పాట్లు ఉంటే ప్రజలందరి ఎదుట ఉపాధ్యాయులను, అధికారులను కించపరచడం పరిపాటిగా మారిపోయింది. విద్యారంగంలో పరిష్కరింపబడాల్సిన సమస్యలపై మాత్రం శ్రద్ధకనబరచరు. ఇటువంటి అధికారుల వైఖరి వల్ల కూడా విద్యారంగం నష్టపోతూంది.

సర్వీసులో ఒక ప్రమోషన్ అయినా పొందాలనేది ప్రతీ ఉద్యోగి కల. ప్రమోషన్ ద్వారా కొద్దో, గొప్పో ఆర్థిక ప్రయోజ నంతోబాటు సోషల్ స్టేటస్ కూడా పెరుగుతుందనే ఆశ. అందుకే ప్రమోషన్ త్వరగా పొందాలనే ప్రతీ ఒక్కరి తాపత్రయం. ప్రభుత్వం ఈ బలహీనతనే తన ఆయుధం చేసుకుంది. విద్యారంగంలో తాను చేపట్టిన సంస్కరణలు ఆటంకాలు లేకుండా అమలయ్యేందుకు స్కూలు అసిస్టెంట్లు, హెడ్మాష్టర్లు, ఎంఇఓలుగా 30,000మందికి ప్రమోషన్లు కల్పిస్తామంటూ ఆశలు కల్పించింది. కాని ఆచరణలో ఏది వాస్తవమో? ఏది భ్రమో? తెలియని స్థితికి నెట్టేసింది.

స్కూలు అసిస్టెంట్లకు సంబంధించి నిబంధనల ప్రకారం ఉన్న ఖాళీలలో 70% ప్రమోషన్లు ద్వారా, 30% డైరక్టు రిక్రూట్‌మెంట్ ద్వారా భర్తీ చేయవలసి యుంటుంది. హెడ్మాష్టర్లు, ఎంఇఓలు మాత్రమే ప్రమోషన్ల ద్వారా భర్తీ చేస్తారు. ప్రమోషన్ పొందినవారికి ఎఫ్ఆర్ 22(బి) ప్రకారం వేతన స్థిరీకరణ చేయడం ద్వారా రెండు ఇంక్రిమెంట్ల ప్రయోజనం కలుగు తుంది. అయితే మొత్తం 100% ఖాళీలు ప్రమోషన్ల ద్వారానే భర్తీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. కోర్టు వివాదం మొత్తం ప్రమోషను ప్రక్రియనే రద్దు చేసింది.

ఇదే కాదు, ప్లస్ టూ హైస్కూల్సులో ప్రమోషన్ పేరుతో పిజి టీచర్లను నియమించిన ప్రక్రియలో కూడా ఇది ప్రమోషన్ కాదు, ఒక ఇంక్రిమెంటు ప్రయోజనం మాత్రమే కల్పిస్తామని చెబుతున్నారు. ఈ విధంగా మొత్తం ప్రమోషన్ ప్రక్రియనే అపహాస్యం చేస్తున్నారు. ప్రమోషన్ పొందిన వారికి, నిబంధనల ప్రకారం రెండు ఇంక్రిమెంట్లకు బదులుగా రూ.2500/- అలవెన్సుగానో, ఒక ఇంక్రిమెంట్ అలవెన్సుగానో నిర్ణయిస్తే ఇవి ప్రమోషన్లేనా? ఏ డిపార్టుమెంట్‌లో లేని ఈ విధమైన ప్రమోషన్లు ఒక విద్యాశాఖలోనే ఎందుకు?

జిఓ 117 అమలు పేరుతో జరుగుతున్న బదిలీల ప్రక్రియ కూడా సజావుగా లేదు. 3,4,5 తరలింపు నేపథ్యంలో ఇప్పటికే ఉన్న 12,000 ఏకోపాధ్యాయ పాఠశాలల సంఖ్య మరింతగా పెరగనుంది. విద్యార్థుల సంఖ్య 21 ఉన్న పాఠశాలల్లో ఇద్దరు ఉపాధ్యాయులు కేటాయించినప్పటికీ సుమారు 25,000 పాఠశాలలో ఒక్క రెగ్యులర్ ఉపాధ్యాయుడు మాత్రమే ఉండే పరిస్థితి ఏర్పడు తున్నది. మరోవైపు స్కూలు అసిస్టెంట్ల సంఖ్య పెరుగుతున్న ప్పటికీ జిఓ 117 అమలు వల్ల వారి పనిభారం మరింత పెరగనుంది. ఉపాధ్యాయుల దృష్టి మరల్చేందుకు బదిలీ ఉత్తర్వులలో ఉపాధ్యాయుల మధ్య చీలిక తెచ్చే నిబంధనలు ముందుకు తెచ్చారు. ఇది ఉపాధ్యాయులను సంతృప్తిపరచేవి కాకపోగా వ్యక్తిగత ప్రయోజనాలు కోసం వెంపర్లాట పడేవిగా మారాయి. సమస్యలు పరిష్కరించకపోగా మొండిగా బదిలీ ప్రక్రియ నిర్వహించడానికే ప్రభుత్వం నిర్ణయించు కోవడంతో అసంతృప్తిగానే ఉపాధ్యాయులు బదిలీలలో పాల్గొనవలసి వస్తున్నది.

ఎప్పుడైతే ఉమ్మడి ప్రయోజనాల స్థానంలో వ్యక్తిగత ప్రయోజనాలు చోటు చేసుకుంటున్నాయో తమ హక్కులు, రాయితీలతోబాటు పోరాడే శక్తిని సైతం ఉపాధ్యాయులు కోల్పోతున్నారు. ఈ బలహీనతనే ప్రభుత్వం సొమ్ము చేసుకుంటోంది. తమకు అనుకూలమైన నిర్ణయాలు చేస్తూ బలవంతంగా అమలు చేస్తోంది. ప్రభుత్వ విధానాలు, అవి వెలువరించే ఉత్తర్వులు ఉపాధ్యాయ వర్గాన్ని చీలిక పీలికలు చేసేవిగానే ఉన్నాయి తప్ప ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేసేవిగా లేవు. ప్రభుత్వ విద్యారంగమే మనకు నీడనిచ్చింది. బ్రతుకునిచ్చింది. అటువంటి ప్రభుత్వ విద్యారంగం మన కళ్ళెదుటే నాశనం అవుతున్నది. ఉపేక్షిస్తూ కూర్చుంటే మన భవిష్యత్తే ప్రశ్నార్థకమవుతుంది.

ఇప్పటికైనా ఈ సత్యాన్ని ప్రతి ఒక్కరూ గ్రహించాలి. ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకునే వైపు ఆలోచించాలి. తాత్కాలిక ప్రయోజనాలకంటే దీర్ఘకాలిక ప్రయోజనాల దిశగా ఆలోచించాలి. ప్రభుత్వ ఆనాలోచిత నిర్ణయాలను ప్రశ్నించాలి. విద్యా వ్యవస్థ బాగు కోసం పోరాడాలి. ఈ క్రమంలోనే ఉపాధ్యాయ సంఘాలన్నిటిని ఐక్యపరచి విద్యారంగాన్ని కాపాడుకునేందుకు సమైక్యంగా పోరడాలని యుటియఫ్ భావిస్తున్నది. అందుకు తగ్గ కృషి కూడా ప్రారంభించింది. ఫ్యాప్టో ఆధ్వర్యంలోని ఉపాధ్యాయ సంఘాలతో చర్చించింది.

ఉపాధ్యాయ సమస్యలతోబాటు ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు, సిపిఎస్ రద్దు, 12వ పిఆర్‌సి ఏర్పాటు, పెండింగ్ డిఏ బకాయిలు, కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలుపై కూడా పోరాడాలని ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) నిర్ణయించింది.

**ఫ్యాప్టో ఆధ్వర్యంలో దశలవారీ పోరాటానికి పిలుపు ఇవ్వబడింది.**

| | |
|---|---|
| 1. సమస్యలపై సిఎస్‌కు రిప్రజెంటేషన్ | **మే 29** |
| 2. జిల్లాల వారీ కలక్టర్లకు ప్రాతినిధ్యం | **జూన్ 5-9** |
| 3. స్థానిక ఎమ్మెల్యేలకు ప్రాతినిధ్యం | **జూన్14-16** |
| 4. ఉమ్మడి జిల్లాల వారీ సదస్సులు | **జూన్ 18 - జూలై 9** |
| 5. సమస్యలపై సిఎస్‌కు నోటీసు | **జూలై 11** |
| 6. మండల కేంద్రాలలో ధర్నాలు | **జూలై 26,27,28** |
| 7. పాత తాలూకా కేంద్రాలలో ధర్నాలు (12 గం.) | **ఆగష్టు 4** |
| 8. జిల్లా కేంద్రాలలో ధర్నా (24 గం.) | **ఆగష్టు 12** |
| 9. రాష్ట్ర వ్యాపిత బైక్ యాత్ర (హిందూపురం-మదనపల్లి-ఇచ్ఛాపురం నుండి) | **ఆగష్టు 25 నుండి** |

ప్రభుత్వ విద్యారంగం బాగును కాంక్షించే వారందరూ ఫ్యాప్టో ఇచ్చిన పోరాట కార్యక్రమాలలో పెద్దఎత్తున స్వచ్ఛందంగా పాల్గొనాలని యుటియఫ్ పిలుపునిస్తున్నది.

# మార్పు రావాలంటే...



ఎన్.వెంకటేశ్వర్లు
UTF రాష్ట్ర అధ్యక్షులు

ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలి. లోతుగా విశ్లేషించాలి. మారడం కోసం ఏ ప్రయత్నం చేయాలో స్పష్టతకు రావాలి. మార్చడం కోసం విప్లవంతంగా ప్రయత్నం చేయాలి అంటే ఘర్షణ పడాలి. మారకుండా యధా పరిస్థితిని కాపాడే శక్తులకు వ్యతిరేకంగా.... మార్పు కోరే అన్ని శక్తులను సంఘటితం చేసి ఘర్షణ పడాలి. కొన్ని శక్తులు ఎందుకు మారకుండా యధాతద పరిస్థితిని కొనసాగాలనుకుంటున్నాయో...కొన్ని శక్తులు ఎందుకు మారాలనుకుంటున్నాయో లోతైన అవగాహన ఉండాలి. **మార్పు అనేది సహజ సిద్ధమైన ప్రకృతి సూత్రం.** ప్రతిదీ మారుతుంది. మారనిది ఏమీ లేదు. అంతర్గత ఘర్షణ వల్ల మనతో సంబంధం లేకుండా కూడా పదార్ధంలో మార్పు జరుగుతుంది. ఈ మార్పు మంచి కావచ్చు చెడు కావచ్చు. మార్పు అభివృద్ధికరం వైపు ఉండాలంటే మనం జోక్యం చేసుకొని ఆ అభివృద్ధికరం వైపు ఉండాలని కోరుకునే శక్తుల్ని సమీకరించి, సంఘటితం చేసి ఘర్షణ పడాలి. అప్పుడు మాత్రమే మనం అనుకునే మార్పు అందరికీ ఉపయోగపడే మార్పు వస్తుంది. అందుకని మంచి వైపు మార్పు కావాలంటే మన జోక్యం అవసరం.

**ప్రకృతిలో.....**

విత్తనం భూమితో ఘర్షణ పడితేనే మొక్కగా మారుతుంది. నడిచి ముందుకు పోవాలంటే కాళ్లకు భూమికి మధ్య ఘర్షణ వల్లే సాధ్యం అవుతుంది. కోడిగుడ్డు పెంకుని ముక్కుతో పొడిస్తేనే కోడి పిల్లగా మారుతుంది. చెరుకు గడ రసాన్ని ఇవ్వాలన్న క్రషర్ తో ఘర్షణ వల్లే జరుగుతుంది. మానవ పరిణామ క్రమంలో ప్రకృతితో నిరంతర ఘర్షణ పడటం వల్లే మనిషి ఈ రూపానికి వచ్చాడు.

**మానవ సమాజంలో ...**

మానవ సమాజంలో ఉత్పత్తి క్రమం ప్రారంభమైన నాటి నుంచి నేటి వరకు చాలా సమాజాలు మారుతూ వస్తున్నాయి. బానిస వ్యవస్థ ఉండేది అనేది విన్నాం. కానీ ఆ బానిస వ్యవస్థ నేడు లేదు. బానిసలకు.. యజమానులకు మధ్య పోరాటం వల్ల బానిస సమాజం పోయింది. రాచరిక వ్యవస్థ స్థానంలో ప్రజాస్వామ్య వ్యవస్థ వచ్చింది. ఫ్రెంచ్, అమెరికన్ బ్రిటిష్ విప్లవాలలో .... భూస్వాములకు పెట్టుబడిదారులకు మధ్య జరిగిన ఘర్షణలో పెట్టుబడిదారులు విజయం సాధించారు. కనుక పెట్టుబడిదారీ సమాజం వచ్చింది.. రష్యా విప్లవం, చైనా విప్లవం, వియత్నాం విప్లవం, క్యూబా విప్లవాలలో పెట్టుబడిదారులు భూస్వాములకు... కార్మికులు రైతులకు మధ్య ఘర్షణ ఏర్పడింది. ఈ ఘర్షణలో కార్మికులు విజయం సాధించారు. సమాజ సంపదను జాతిపరం చేసారు. అందుకే సోషలిస్టు సమాజాలు ఏర్పడ్డాయి..

**ఘర్షణలు ఎందుకు వస్తాయి...**

పరస్పర విరుద్ధ ప్రయోజనా లు ఉన్న వారి మధ్య నిరంతరం ఘర్షణ జరుగుతుంది.. పెట్టుబడి పెట్టి లాభాలు పొందాలని పెట్టుబడి దారులు చేసిన పనికి తగ్గ ప్రతిఫలం రావాలని కార్మికులు కోరుకుంటారు. ఇరువురిది వేరు వేరు ప్రయోజనాలు. ఉత్పత్తిలో భాగస్వామ్యం కాకుండా ఉత్పత్తిని అనుభవించేవారు ఒకరైతే... ఉత్పత్తిలో భాగస్వామ్యం అయ్యి కూడా ఉత్పత్తి ద్వారా వచ్చిన సంపదలో కనీసం వాటా లేనివారు ఇంకొకరు ఈ విరుద్ధ ప్రయోజనాల మధ్య నిరంతరం ఘర్షణ జరుగుతుంది..

**ఘర్షణలో మనం ఎటు ...**

ఉచిత సబ్సిడీలు తీసుకుంటూ సోమరిలుగా కొద్దిమంది మారిపోతున్నారని ,మేము కష్టపడుతున్నాం కనుక నెలవారి జీతం తీసుకుంటున్నామని.. మా కష్టానికి ప్రతిఫలం మేము తీసుకుంటున్నాం... మీరేమీ కష్టపడకుండా సబ్సిడీలు అనుభవిస్తున్నారు... అంటూ ఈ మధ్య కొంతమంది మాట్లాడు కోవడం, సోషల్ మీడియాలో ఈ విషయాలను వైరల్ చేయటం చూస్తూ ఉన్నాం. అసలు సోమరులు ఎవరు? ఈ రోజు మనం అనుభవిస్తున్న ప్రతి వస్తువు శ్రమజీవుల చమట చుక్క నుంచి ఉత్పత్తి అయినదే. శ్రమజీవుల చెమట చుక్క వారి శరీరం నుంచి చిందించకపోతే మన నోటి కాడికి బువ్వే రాదు ..ఆ మాటకొస్తే **మనం అనుభవిస్తున్న ప్రతిదీ ఆ చెమట చుక్క ఫలితమే.** సబ్సిడీల రూపంలో ఏదో కొద్ది మొత్తంలో ఇస్తున్నట్లు అనిపిస్తుంది. కానీ నికరంగా వాళ్ళకి రావాల్సిన వాటా చాలా లక్షల్లో ఉంటుంది. దీన్ని లెక్కించటం మన గణిత శాస్త్రానికి కూడా సాధ్యం కాదు. ఒక్క సామాజిక దృక్పధ శాస్త్రానికి మాత్రమే సాధ్యం. ఆ సామాజిక దృక్పథం వైపు మనం ఆలోచించాలి. ఆ శ్రమ చేసే జీవుల వైపు మన ఆలోచన ఉండాలి.. వాళ్లని మరింత చైతన్యం చేసి ఈ సమాజం మార్పుకి దోహదపడే వైపు మనం ఉండాలి ...కానీ ఎందుకో మనము ఉత్పత్తిలో భాగస్వామ్యం కాని వారి వైపే ఉండటానికి ఎక్కువగా ఇష్టపడుతూ ఉన్నాం. కొద్దిగా పరిశీలించుకుందాం.... ఆలోచిద్దాం... ఎవరు ఉత్పత్తి చేస్తున్నారు ఎవరు ఉత్పత్తి అనుభవిస్తున్నారు అందుకనే **చెమట చుక్క వైపా....సోమరులవైపా...** నిర్ధారించుకోవలసిన సమయం వచ్చేసింది .ఇక అలస్యం చేస్తే ఉపయోగం లేదు. ఘర్షణకి దిగబడాల్సిందే.. మార్పు వైపు పోరాడాల్సిందే.. అంతిమ విజయం చెమట చుక్కలదే... ఇది చరిత్ర చెప్పిన సత్యం. ఆవైపు మన ఆలోచనలను, మన నడకను సాగిద్దాం...

# విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు

1966 నుండి 1969 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విశాఖ ఉక్కు - ఆంధ్రుల హక్కు నినాదంతో రాష్ట్ర వ్యాప్తంగా చేసిన వీరోచిత పోరాటం లో 32 మంది పోలీసు కాల్పులలో చేసిన బలిదానంతో వైజాగ్ స్టీల్ ప్లాంట్ ను సాధించుకున్నాం. ఈ పోరాటం చేసిన 25 సంవత్సరాలు తర్వాత 1991లో వైజాగ్ స్టీల్ ఉత్పత్తిని ప్రారంభించింది. ప్రస్తుతం దక్షిణాదిలో ప్రభుత్వ రంగంలో ఉన్న ఏకైక ఉక్కు కర్మాగారం విశాఖ. పూర్వ ప్రధానులు వి.పి. సింగ్, పీవీ నరసింహారావు ,మన్మోహన్ సింగ్ లు విశాఖ ఉక్కుని" ప్రైడ్ ఆఫ్ ది స్టేట్ అండ్ నేషన్" అని ప్రకటించారు.దీని ఏర్పాటుకు ప్రభుత్వం పెట్టిన పెట్టుబడి సుమారు 5000 కోట్లు మాత్రమే. 3.2 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో ప్రారంభమై ప్రస్తుతం సంవత్సరానికి 7.3 మిలియన్ టన్నుల లిక్విడ్ స్టీల్ ఉత్పత్తి సామర్థ్యం తో పనిచేస్తుంది. 20 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యం వరకు పెంచడానికి అవకాశాలు ఉన్నాయి. స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు 22వేల ఎకరాల భూమిని రైతులు ప్రజాప్రయోజనార్థం ఇవ్వటం జరిగింది. ప్రస్తుతం 15000 మంది శాశ్వత ప్రాతిపదికన 20000 మంది కాంట్రాక్ట్ పద్ధతిన ఉపాది పొందుతున్నారు. సుమారు ఒక లక్ష కుటుంబాలు స్టీల్ ప్లాంట్ మరియు దాని అనుబంధం పరిశ్రమల ద్వారా లబ్ధి పొందు తున్నారని అంచనా. నిపుణుల అంచనా ప్రకారం స్టీల్ ప్లాంట్ భూముల మార్కెట్ విలువ 1.5 లక్షల కోట్లు. స్టీల్ ప్లాంట్ విశాఖపట్నంలోని పరిసర ప్రాంతాల అభివృద్ధిలో తద్వారా ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధిలో ప్రముఖ పాత్ర పోషిస్తుంది.



జి.వెంకటేశ్వరరావు
గుంటూరు జిల్లా

ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం షెడ్యూల్ 13 లో ప్రత్యేక హోదా, రైల్వే జోన్, దుగ్గరాజపట్నం ఓడరేవు, కడప ఉక్కు కర్మాగారం, 11 జాతీయ విద్యా సంస్థలు మొదలైన హామీలను అమలు చేయడంలో కేంద్రం తగిన నిధులు కేటాయించకుండా ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారు.

జనవరి 2021లో నష్టాలను సాకుగా చూపి క్యాబినెట్ కమిటీ 100% డిజిన్వెస్ట్మెంట్ కు ఆమోదం తెలపడంతో ఈ ప్రైవేటీకరణ ప్రక్రియ ప్రారంభమైంది. ఆరోజు మొదలు సుమారు 800 రోజుల నుండి ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ పేరుతో కార్మికులు ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా విశాఖ ఉక్కు పరిరక్షణకు పోరాడుతు న్నారు. ప్రభుత్వ సహకారం మరియు ప్రభుత్వ పెట్టుబడితో విశాఖ ఉక్కును లాభాల బాటలో నడపడానికి అవకాశం ఉంది.

ప్రైవేటు కంపెనీలకు ఇబ్బడి ముబ్బడిగా ఐరన్ ఓర్, బొగ్గు, ఇతర గనులను కేటాయించిన కేంద్ర ప్రభుత్వం విశాఖ ఉక్కుకు అవసరమైన ప్రత్యేక ఐరన్ ఓవర్ గనులను కేటాయించలేదు. సొంత గనులు లేని పబ్లిక్ రంగ ఉక్కు పరిశ్రమ ఆర్.ఐ.ఎన్.ఎల్ మాత్రమే.

విశాఖ స్టీల్ప్లాంట్కు అవసరమైన ప్రత్యేక ఐరన్ ఓర్ (ఇనుప ఖనిజం) గనులను కేటాయించకపోవడంతో తను ఉత్పత్తి ఖర్చులో 60 శాతం వరకు ముడి సరుకు పైన ఖర్చు చేయాల్సి వస్తుంది. ప్రైవేటు కంపెనీలకు ఐరన్ ఓరు, బొగ్గు, ఇతర గనులు కేటాయించడం వలన వారు ఉత్పత్తిలో ముడిసరుకు ఖర్చు 40 శాతం లోపల ఉంటుంది. దీనితో ఉత్పత్తి వ్యయం పెరిగి ప్రైవేటు వారితో పోటీ పడడంలో వెనక పడవలసి వస్తుంది. కార్పొరేట్లకు 12.5 లక్షల కోట్లు అప్పు రద్దు చేసిన కేంద్ర ప్రభుత్వం విశాఖ ఉక్కు పరిరక్షణకు అప్పులపై వడ్డీ తగ్గించి, అప్పు తీర్చే సమయాన్ని రీషెడ్యూల్ చేయడం, అప్పును మూలధన పెట్టుబడిగా మార్చడం ద్వారా పరిరక్షించ వచ్చు. ముడి సరుకుని “ఎన్ఎండిసి” నుండి మార్కెట్ ధరకు కొనుగోలు చేయాల్సి రావడం, ముడి సరుకు కొరతతో స్టీల్ప్లాంట్ 50% కెపాసిటీతోనే పని చేయాల్సి వస్తుంది. అవసరమైన మూలధనాన్ని కేంద్ర ప్రభుత్వమే సమకూర్చి 100% కెపాసిటీతో పనిచేయించినట్లయితే లాభాల బాటలో నడుస్తుంది. 2021 - 22లో విశాఖ ఉక్కు 931 కోట్ల లాభాన్ని అర్జించింది. లక్షన్నర కోట్లు ఆస్తులున్న స్టీల్ ప్లాంట్ కు దాదాపు 25 వేల కోట్లు రుణ సదుపాయం మాత్రమే ఉంది. అదే స్థాయిలో ఆస్తులున్న ప్రైవేటు కంపెనీలకు దాదాపు 70 నుండి 80 వేల కోట్ల రుణ సదుపాయాన్ని కల్పించారు.బ్యాంకుల ద్వారా రుణ సదుపాయాన్ని పెంచడం ద్వారా నిధులను సమకూర్చుకునే అవకాశాన్ని కల్పించవచ్చు. గత రెండు సంవత్సరాల నుండి ఆర్ ఐ ఎన్ ఎల్ హైరింగ్పై ఫ్రీజింగ్ విధించుటవలన రిటైర్మెంట్ ఖాళీలు భర్తీ చేయకపోవడంతో సంస్థ కార్మికుల కొరతను ఎదుర్కొంటుంది.

దశాబ్దాల తరబడి కేంద్ర ప్రభుత్వం సొంత గనులను కేటాయించకపోవడంతోబాటు స్టీల్ప్లాంట్ను బలహీనపరిచే చర్యలను కూడా ఎదుర్కొని విశాఖ ఉక్కుని నాణ్యత ప్రమాణాలు, నిర్వహణలో తిరుగులేని విధంగా కార్మికులు నిలబెట్టారు. ఇది ప్రభుత్వ యాజమాన్యంలో ఉంటేనే కార్మికుల సంక్షేమం, సామాజిక న్యాయం సాధ్యం అవుతుంది. దీనికోసం అన్ని రాజకీయ పార్టీలు ఆంధ్ర రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసం ఏకమై పోరుబాటలో నడవడం ద్వారా విశాఖ ఉక్కును పరిరక్షించాలి.

# పదవ తరగతి-2023 పరీక్షా ఫలితాలు - విశ్లేషణ



**ఎన్.కుమార్‌రాజా**
ప్రధాన సంపాదకులు
ఐక్యఉపాధ్యాయ

పదవ తరగతి పరీక్షా ఫలితాలు మే 6న విడుదల అయ్యాయి. ఆరు పేపర్ల పరీక్షా విధానంలో ఈ సంవత్సరం జరిగిన పరీక్షా ఫలితాలు గురించి తెలుసుకుందాం.

పదవ తరగతి 2023 ఏప్రియల్ పబ్లిక్ పరీక్షలకు రెగ్యులర్ విద్యార్థులు మొత్తం 6,09,081గాను 6,05,052 మంది హాజరయ్యారు. వారిలో 4,37,196 మంది ఉత్తీర్ణత సాధించారు. ఉత్తీర్ణులైన వారిలో బాలుర శాతం 69.27% కాగా, బాలికల శాతం 75.38%. మొత్తంగా 72.26% ఉత్తీర్ణత సాధించారు. బాలురకంటే బాలికల ఉత్తీర్ణత శాతం 6.11% ఎక్కువగా ఉంది.

రాష్ట్ర వ్యాప్తంగా 933 పాఠశాలలు 100% ఉత్తీర్ణత సాధించాయి. 38 పాఠశాలలు సున్నా ఫలితాలు సాధించాయి.

**జిల్లాల వారీగా ఫలితాలు :**

| జిల్లా పేరు | APRIL-2023 | | | | | |
|---|---|---|---|---|---|---|
| | ఉత్తీర్ణులైనవారు | | | ఉత్తీర్ణత శాతం | | |
| | Boys | Girls | Total | Boys | Girls | Total |
| పార్వతీపురం మన్యం | 4518 | 4832 | 9350 | 85.98 | 88.92 | 87.47 |
| శ్రీకాకుళం | 12152 | 12127 | 24279 | 82.66 | 86.48 | 84.53 |
| విశాఖపట్నం | 11507 | 11185 | 22692 | 80.96 | 84.52 | 82.68 |
| వైఎస్ఆర్ | 10892 | 10632 | 21524 | 77.47 | 81.55 | 79.43 |
| అనకాపల్లి | 8320 | 8901 | 17221 | 74.29 | 81.27 | 77.74 |
| గుంటూరు | 10253 | 10030 | 20283 | 74.94 | 80.09 | 77.40 |
| విజయనగరం | 9145 | 9285 | 18430 | 74.70 | 78.70 | 76.66 |
| తిరుపతి | 10139 | 9837 | 19976 | 73.16 | 78.51 | 75.70 |
| శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు | 9933 | 10533 | 20466 | 73.11 | 78.14 | 75.61 |
| బాపట్ల | 6116 | 6401 | 12517 | 72.18 | 78.56 | 75.31 |
| కృష్ణ | 7317 | 7371 | 14688 | 71.18 | 78.5 | 74.67 |
| ప్రకాశం | 10623 | 10554 | 21177 | 72.12 | 75.44 | 73.74 |
| డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ | 6592 | 7323 | 13915 | 69.14 | 77.89 | 73.48 |
| ఎన్ టి ఆర్ | 9691 | 10137 | 19828 | 70.78 | 75.4 | 73.07 |
| అన్నమయ్య | 7624 | 8385 | 16009 | 68.33 | 75.81 | 72.05 |
| తూర్పు గోదావరి | 7641 | 8157 | 15798 | 67.42 | 73.28 | 70.32 |
| చిత్తూరు | 7181 | 7692 | 14873 | 64.78 | 74.65 | 69.53 |
| పల్నాడు | 8141 | 8652 | 16793 | 65.43 | 73.75 | 69.47 |
| కాకినాడ | 8797 | 9811 | 18608 | 64.68 | 71.31 | 68.02 |
| అనంతపురం | 9594 | 10060 | 19654 | 62.68 | 70.06 | 66.25 |
| పశ్చిమ గోదావరి | 6360 | 7002 | 13362 | 61.79 | 70.2 | 65.93 |
| ఏలూరు | 6661 | 7662 | 14323 | 60.26 | 68.37 | 64.35 |
| శ్రీ సత్యసాయి | 6740 | 7009 | 13749 | 58.27 | 65.65 | 61.81 |
| అల్లూరి సీతారామ రాజు | 3087 | 3593 | 6680 | 61.30 | 61.50 | 61.41 |
| కర్నూలు | 8527 | 8912 | 17439 | 55.89 | 65.88 | 60.58 |
| నంద్యాల | 6669 | 6893 | 13562 | 57.46 | 63.52 | 60.39 |
| మొత్తం | 214220 | 222976 | 437196 | 69.27 | 75.38 | 72.26 |

పార్వతీపురం మన్యం జిల్లా రాష్ట్రం లో 26 జిల్లాల్లో అత్యధిక శాతం 87.47% సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. నంద్యాల జిల్లా అత్యల్ప శాతం 60.39% ఉత్తీర్ణత సాధించి చివరి స్థానంలో నిలిచింది.

**సబ్జెక్టుల వారీగా ఉత్తీర్ణత శాతం :**

| Subjects | APRIL -2023 | | |
|---|---|---|---|
| | హాజరైన వారు | ఉత్తీర్ణులైనవారు | ఉత్తీర్ణతాశాతం |
| 1st Language(తెలుగు) | 604211 | 553017 | 91.53 |
| 2nd Language(హిందీ) | 603198 | 575425 | 95.40 |
| 3rd Language(ఇంగ్లీష్) | 603431 | 592238 | 98.15 |
| గణితం | 604548 | 481409 | 79.63 |
| జనరల్ సైన్స్ | 604490 | 509169 | 84.23 |
| సోషల్ స్టడీస్ | 604465 | 560135 | 92.67 |

సబ్జెక్టుల వారీగా ఉత్తీర్ణత శాతం పరిశీలిస్తే ప్రథమ స్థానంలో ఇంగ్లీషు, తర్వాత స్థానంలో వరుసగా హిందీ, సోషల్, తెలుగు, జనరల్ సైన్సు, గణితం ఉన్నాయి. గత సంవత్సరంతో పోలిస్తే ఉత్తీర్ణత శాతం కొన్ని సబ్జెక్టులలో కొద్దిగా పెరిగింది. కొన్నింటిలో కొద్దిగా తగ్గింది.

**మీడియం వారీగా ఉత్తీర్ణత శాతం :**

| మీడియం | హాజరైన అభ్యర్థుల సంఖ్య | ఉత్తీర్ణులైన అభ్యర్థుల సంఖ్య | ఉత్తీర్ణత శాతం |
|---|---|---|---|
| తెలుగు | 168107 | 84047 | 50.00% |
| ఇంగ్లీష్ | 432641 | 349673 | 80.82% |
| హిందీ | 6 | 6 | 100% |
| ఉర్దూ | 2659 | 2098 | 78.90% |
| కన్నడ | 567 | 412 | 72.66% |
| తమిళం | 267 | 234 | 87.64% |
| ఒడియా | 805 | 726 | 90.19% |
| మొత్తం | 605052 | 437196 | |

మీడియం వారీ ఉత్తీర్ణత పరిశీలించినప్పుడు ఇంగ్లీషు మీడియం విద్యార్థులు 80.82%తో, తెలుగు మీడియం విద్యార్థులు 50% ఉత్తీర్ణత కలిగి ఉన్నారు.

మొత్తం మీద ఈ సంవత్సరం ఫలితాలు పరిశీలిస్తే పలు అంశాలలో పెరుగుదల కన్పిస్తున్నది. నూతనంగా 26 జిల్లాలు ఏర్పడి, నూతన జిల్లాల వారీగా పరీక్షల నిర్వహణ, నూతన జిల్లాల్లో మూల్యాంకనం జరిగింది.

రాష్ట్రంలో ఈ సంవత్సరం పలు ఉన్నత పాఠశాలల్లో 3,4,5 తరగతులను విలీనం చేయడం, విద్యా సంవత్సరం మధ్యలో సబ్జెక్టు టీచర్లను కేటాయించడం, మార్పులు చేర్పులు చేయడం, కొన్ని పాఠశాలల్లో సబ్జెక్టు టీచర్ల కొరత వుండటం, మీడియం వారీగా స్టాఫ్ ప్యాటర్న్ లేకపోయినా ప్రభుత్వ, ప్రభుత్వ రంగ పాఠశాలలు మెరుగైన ఫలితాలు సాధించాయి.

ఈ విద్యా సంవత్సరంలో అయినా ఈ సమస్యలను పరిష్కరించ డంతోపాటు పూర్తిస్థాయి ఉప విద్యాశాఖాధికారి పోస్టులు భర్తీ చేయడం, పర్యవేక్షణ అకడమిక్ సలహాలు అందించేలా ఉండటం, విద్యార్థి, ఉపాధ్యాయ నిష్పత్తి మేరకు సబ్జెక్టు ఉపాధ్యాయులను నియమించడం, ఉపాధ్యాయులపై యాప్స్ నిర్వహణ వంటి బోధనేతర పనుల భారం తొలగించడం వంటి చర్యలు చేపడితే వచ్చే సంవత్సరం మరింత మెరుగైన ఫలితాలు సాధించవచ్చు. ఆ దిశగా పాఠశాల విద్యాశాఖ చర్యలు చేపట్టి ప్రభుత్వ పాఠశాలలు బలోపేతానికి కృషి చేస్తుందని ఆశిద్దాము.

## ఉద్యమ పోరాటయోధుడు

# అక్కినేని కృష్ణ సుందరరావు




యుటిఎఫ్ నాయకుడు, ఉద్యమ పోరాట యోధుడు కార్యకర్తలచే ఏకెస్‌గా పిలువబడే అక్కినేని కృష్ణ సుందరరావు మేనెల 9వతేదీన అకాల మరణం చెందడం యుటిఎఫ్ కుటుంబానికి తీరని లోటు. ఉద్యోగ ప్రారంభం నుంచి యుటిఎఫ్ లో కొనసాగుతూ, ఆగిరిపల్లి మండల శాఖ ప్రధానకార్యదర్శిగా, జిల్లా కార్యదర్శిగా నూజివీడు ప్రాంత యుటిఎఫ్ శాఖల పటిష్టానికి ఏకెఎస్ చేసిన కృషి అమోఘం. ఆనాటి జిల్లా ప్రధానకార్యదర్శి బొడ్డునాగేశ్వరరావు గారితో కలిసి జిల్లాలోఅన్ని ప్రాంతాలకు క్యాంపెయిన్లకు, జిల్లాకేంద్రానికి సమస్యల ప్రాతినిధ్యం కోసం నిరంతరం పనిచేసేవారు. నూజివీడు కో-ఆపరేటివ్ సొసైటి గత 20 సంవత్సరాలుగా యుటిఎఫ్ అధ్యక్ష స్థానంలో ఉన్నదంటే దానికి కారణం అక్కినేని కృష్ణసుందర రావు గారు. అనంతరం కృష్ణాజిల్లా కోశాధికారిగా, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శిగా సంఘకార్యకలాపాలలో చురుకుగా పాల్గొని సంఘ ఆడిట్ విషయంలో తనదైన ముద్ర వేశారు.

యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శిగా రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు తలలో నాలుకగా ఉంటూ సమావేశాల నిర్వహణ, పోరాటాలు ఉద్యమాలకు స్ఫూర్తినిస్తూ తన సమయాన్ని పూర్తిస్థాయిలో సంఘ అభివృద్ధికి కేటాయించేవారు.

కామ్రేడ్ ఏకేఎస్ పోరాట పటిమ, ఉద్యమ స్ఫూర్తి నేటి తరం నాయకులకు ఎంతో ఆదర్శనీయం. ధర్నాలకు, పికెటింగ్‌లకు, నిరాహార దీక్షలకు సైతం వెనకడుగు వేయక పాల్గొనేవారు. సభల్లో ఎక్కువగా ఉపన్యాసాలు ఇవ్వకుండా క్లుప్తంగా తన సందేశాలను ముగించి పని సామర్థ్యాన్ని అందరికీ ఆదర్శంగా చూపేవారు. ఇలాంటి పాతతరం నాయకులు చూపిన మార్గం మనందరికీ ఆదర్శంగా ఉండాలి.

ఉమ్మడి కృష్ణా జిల్లాలో ఎక్కడ సమావేశం జరిగినా హాజరయ్యే వారు. ఎమ్మెల్సీ ఎన్నికలు, కో-ఆపరేటివ్ సొసైటి ఎన్నికలు ఎక్కడ జరిగిన పూర్తి బాధ్యతలు భుజాన వేసుకుని సంఘాన్ని గెలుపు దిశగా నడిపించటంలో అందెవేసిన చెయ్యి సుందర రావు గారిది. నూజివీడు యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయము భవనం నిర్మాణంలో వీరి పాత్ర ప్రముఖం. ఆగిరిపల్లి యుటిఎఫ్ భవన నిర్మాణము కూడా వీరి ప్రోత్సాహంతో ముందుకు సాగింది.

అక్కినేని కృష్ణసుందర రావు గారు 1984లో ఉమ్మడి కృష్ణ జిల్లాలో సెకండరీ గ్రేడు ఉపాధ్యాయునిగా ముసునూరు మండలం చెక్కపల్లిలో ఉద్యోగంలో చేరారు. తదుపరి 1987లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆగిరిపల్లికి బదిలీ అయ్యారు. 1987లో యుటియఫ్ మండల శాఖకు ప్రధానకార్యదర్శిగా తొలిసారి సంఘ బాధ్యతలు చేపట్టారు. తర్వాత నూజివీడు శాఖకు ప్రధానకార్యదర్శిగా పనిచేశారు. సమయపాలన, క్రమశిక్షణకు, అంకితభావానికి పెట్టింది పేరుగా పిలవబడే కృష్ణ సుందర రావు గారిని కార్యకర్తలు కా॥ ఏ.కె.ఎస్.గా పిలిచేవారు. అంచెలంచెలుగా ఎదిగిన కృష్ణ సుందర రావు గారు ఉమ్మడి కృష్ణా జిల్లా కార్యదర్శిగా, కృష్ణా జిల్లా కోశాధికారిగా, రాష్ట్ర కార్యదర్శిగా ఇలా అనేక బాధ్యతలు చేపట్టడం ఆ బాధ్యతలకు వన్నె తీసుకునిరావటం వారి గొప్పదనం.

యుటిఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో నిరంతరం ఉంటూ బడి బాధ్యతల తర్వాత సంఘ బాధ్యతలకు హాజరై సంఘమే ముఖ్యంగా పనిచేస్తూ... హక్కులే కాదు బాధ్యతలు కూడా నెరవేర్చాలి అనే సందేశాన్ని ఇచ్చారు. చివరిగా ఎన్‌టిఆర్ జిల్లా విద్యాశాఖాధికారి గారికి మే 9వ తేదీన పలు అంశాలపై జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులతో పాటు అనేక కీలక సమస్యలను వారితో చర్చించటం జరిగింది. ఆ కార్యక్రమం ముగించుకుని ఇంటికి వెళ్ళిన కామ్రేడ్ ఏకేఎస్ ఆకస్మాత్తుగా గుండెపోటుకు గురై మనల్ని, సంఘాన్ని విడిచి వెళ్ళారు.

ఎంఎల్‌సిలు రాష్ట్ర నాయకులు కలిసి వారి కుటుంబాన్ని పరామర్శించటం, వారి భౌతిక దేహాన్ని రాష్ట్ర కార్యాలయానికి సందర్శనార్థం తీసుకురావటం వారికి సంఘం ఇచ్చిన గౌరవం. అశేష కార్యకర్తలు, ఉపాధ్యాయులు, మండల, జిల్లా, రాష్ట్ర నాయకత్వం, ఎమ్మెల్సీల సమక్షంలో వారి అంత్యక్రియలు జరిగాయి. వారి ఆశయాల సాధనకు ఆహరహం కృషి చేస్తామని వారి సంతాప సభలో ప్రతి ఒక్కరూ ప్రతిన బూనటం వారికి ఘన నివాళి.

**జోహార్ అక్కినేని కృష్ణసుందర రావు**

# యుటియఫ్ ప్రాతినిధ్యాలు

**పాఠశాల విద్యారంగ ఉపాధ్యాయ సమస్యలపై యుటియఫ్ రాష్ట్ర కమిటీ మే నెలలో పాఠశాల విద్యాశాఖ మంత్రి, అధికారులు మరియు ఇతర శాఖల అధికారులతో పలు ప్రాతినిధ్యాలు చేయటం జరిగింది.**

**04.05.2023**

గిరిజన ఆశ్రమ పాఠశాలలో సిఆర్‌టిలుగా 1776మంది పనిచేస్తున్నారు. 2023-24 విద్యా సం॥కి గాను ఈ సిఆర్‌టిలను రెన్యువల్ చేయడానికి (ఫైల్ నం.2043247) ఆర్థిక శాఖ అనుమతి కోసం పంపారు. తిరిగి 2023-24 విద్యా సం॥లో రెన్యువల్ చేయవలసినదిగా కోరుతూ ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శికి మే 4న ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

**05.05.2023**

2022 ఏప్రియల్ 25న సిపిఎస్ రద్దు చేయాలని యుటియఫ్ వివిధ ఉపాధ్యాయ సంఘాలు పోరాటానికి పిలుపునిచ్చాయి. ఈ పోరాటంలో పాల్గొన్నందుకు 65మంది ఉపాధ్యాయులపై కేసులు బనాయించడం జరిగినది. గత సంవత్సరం చేసిన ఉద్యమానికి ఈ సంవత్సరం 2023 మే 8న కోర్టుకు రావాలని సమన్లు జారీ చేసారు.

సిపిఎస్ రద్దు పోరాటంలో పాల్గొన్న 65మంది ఉపాధ్యాయులపై పెట్టిన కేసులతోపాటు, రాష్ట్ర వ్యాపితంగా ఉపాధ్యాయులపై పెట్టిన అన్ని కేసులను ఉపసంహరించుకోవాలని కోరుతూ పాఠశాల విద్యా శాఖ మాత్యులు బొత్స సత్యన్నారాయణ గారికి మే 5న ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

**11.05.2023**

బాపట్ల జిల్లా బల్లికురవ మండల ఎంఇఓ బి.వీరరాఘవయ్య ఉపాధ్యాయులను ఏకవచనంతో సంబోధించడం, ప్రాతినిధ్యాలకు వెళ్ళిన సంఘాలను, ఉపాధ్యాయులను కనీసం సమస్యలు వినకుండా నియంతృత్వంగా వ్యవహరించడం, గుంటూరు జిల్లా వట్టి చెరుకూరు మండలం, బాపట్ల జిల్లా అద్దంకి మండలంలో పనిచేస్తున్న సందర్భంగా ఉపాధ్యాయుల నుండి డబ్బులు వసూళ్ళు చేయడం, అప్పు తీసుకుని తిరిగి చెల్లించకుండా వుండటం చేస్తున్నారు. ఈ అంశాలపై యుటియఫ్ ప్రాతినిధ్యం మేరకు శాఖాపరమైన ఎంక్వయిరీ చేసి 2 ఇంక్రిమెంట్స్ కట్ చేయాలని ఉత్తర్వుల ఇచ్చారు. కాని, ఉత్తర్వులు అమలు జరుగలేదు. అమలు చేయవలసిన అధికారులు ఉదాసీనంగా వ్యవహరించడం వల్ల బి.వీరా రాఘవయ్య తన వైఖరి సరిచేసుకోకపోగా మరింత ఎక్కువగా అవినీతికి పాల్పడుతున్నారు.

ప్రస్తుతం పనిచేస్తున్న బల్లికురవ మండలంలో కూడా లక్షలు రూపాయలు దుర్వినియోగం చేసారని ఆరోపణలు ఉన్నాయి. వీటిపై శాఖాపరమైన ఎంక్వరీ జరిపి, మండల విద్యా శాఖాధికారి బాధ్యత నుండి సస్పెండ్ చేయాలని కోరుతూ పాఠశాల విద్యాశాఖ కమీషనర్ & డైరక్టర్ వారికి మే 5న ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

**05.05.2023**

2022 డిసెంబర్ 9న ఇచ్చిన ప్రొసీడింగ్స్ ఆధారంగా రిక్వెస్ట్ బదిలీలు కోరుకున్న జిల్లాల మరియు అంతర్‌జిల్లా ఉపాధ్యాయులను రిలీవ్ చేయవలసిందిగా ఉత్తర్వులు ఇచ్చియున్నారు. ఉపాధ్యాయ సంఘాలు, ఉపాధ్యాయులు పోరాడి సాధించుకున్న పారదర్శక కౌన్సిలింగ్ విధానానికి భిన్నంగా ఈ ఉత్తర్వులు ఉన్నాయి.

అలాగే గత సంవత్సరం బదిలీలు, ప్రమోషన్లు నిర్వహించలేక పోయారు. విద్యా సంవత్సరానికి ముందే బదిలీలు నిర్వహించాలని ఉపాధ్యాయుల బలమైన ఆకాంక్షగా ఉన్నది. ఈ నేపథ్యంలో ఈ రకమైన రిక్వెస్ట్ బదిలీలకు అనుమతిం చటం సరికాదని, తక్షణం రిక్వెస్ట్ బదిలీల కోసం ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేయాలని, పారదర్శక పద్ధతిలో నిర్వహించే కౌన్సిలింగ్ విధానం ద్వారానే అన్ని రకాల బదిలీలు నిర్వహించాలని కోరుతూ విద్యాశాఖ మాత్యులు బొత్స సత్యన్నారాయణ గారికి మే 5న ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

**16.05.2023**

**ఉపాధ్యాయుల బదిలీలకు సంబంధించి :**

1. బదిలీలకు గరిష్ట కాలపరిమితి ప్రధానోపాధ్యాయులకు 5 సం॥లు, మిగిలిన క్యాడర్లకు 8 సం॥లు కొనసాగించాలి.
2. ఉపాధ్యాయుడు ఏ విధంగా రేషనలైజేషన్‌కు గురి అయినప్పటికీ అందరికీ సమానంగా రేషనలైజేషన్ పాయింట్లు ఇవ్వాలి.
3. జిఓ 37, జిఓ 54లలో పేర్కొన్న వ్యాధులతో ఇబ్బందిపడే ఉపాధ్యాయులు, వారిపై ఆధారపడిన భార్య / భర్త మరియు పిల్లలకు మాత్రమే ప్రిఫరెన్షియల్ కేటగిరీ వర్తింపజేయాలి.
4. శస్త్ర చికిత్స చేయించుకున్న ఉపాధ్యాయులు ప్రిఫరెన్షియల్ కేటగిరీలో దరఖాస్తు చేసుకుంటే అట్టివారు 2020 బదిలీల తర్వాత శస్త్ర చికిత్స చేయించుకున్నవారై ఉండాలి.
5. 2021లో ప్రమోషన్లు పొందిన వారిని బదిలీల నుండి మినహాయించాలి. తర్వాత ప్రమోషన్లు పొందిన ఉపాధ్యాయు లందరికీ బదిలీ కౌన్సిలింగ్‌లోనే శాశ్వత ప్లేస్‌లు కేటాయింపు చేసేలా తగు మార్గదర్శకాలు రూపొందించాలి.
6. రిటైర్‌మెంట్ వయస్సు 3 సం॥లలోపు కలిగిన వారికి కంపల్సరీ బదిలీల నుండి మినహాయింపు ఇవ్వాలి.
7. రిటైర్‌మెంట్ 5 సం॥లలోపు సర్వీస్ కలిగిన వారికి 5 అదనపు పాయింట్లు కేటాయించాలి.

**ప్రమోషన్లకు సంబంధించి :**

1. సెకండరీగ్రేడ్ టీచర్లకు రెండు దఫాలుగా ఇచ్చిన ప్రమోషన్లకు వారికి కౌన్సిలింగ్ నిర్వహించిన తేదీ నుండే రెగ్యులర్ ప్రమోషన్లుగా పరిగణిస్తూ ఉత్తర్వులు ఇవ్వాలి. వారికి సర్వీసు రూల్సునను సరించి ఎఫ్ఆర్ 22(ఎ)(1) ప్రకారం ప్రమోషన్ ఇంక్రిమెంట్ ఇచ్చి, ఎఫ్ఆర్ 31(2) మరియు ఎఫ్ఆర్ 22 (బి) ప్రకారం వారి వేతనాన్ని పున:స్థిరీకరించేలా తగు ఉత్తర్వులు జారీ చేయాలి.
2. ప్లస్ టూ తరగతులకు నిర్వహించే ప్రమోషన్లు కూడా రెగ్యులర్ ప్రాతిపదికనే చేపట్టాలి. ప్లస్‌టూ తరగతులు బోధించే ఉపాధ్యాయులకు ప్రత్యేక క్యాడర్ ఏర్పాటు చేస్తూ సర్వీస్‌రూల్సులో మార్పులు చేయాలి.
3. తెలుగు, హిందీ ప్రమోషన్లకు ఆప్షన్ ఇచ్చిన వారికి ఇప్పటికీ ప్రమోషన్లు ఇవ్వనందున వారికి అర్హత కలిగిన ఇతర సబ్జెక్టు ప్రమోషన్లలో అవకాశం కల్పించాలి.

వంటి సమస్యల పరిష్కారం కోరుతూ విద్యాశాఖ మాత్యులు బొత్స సత్యన్నారాయణ గారికి, పాఠశాల విద్యాశాఖ కమీషనర్ మరియు డైరక్టర్ గారికి మే 16న ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

**23.05.2023**

బదిలీల జిఓ 47లో గల నిబంధనలలో ఈ క్రింది అంశములపై స్పష్టత లేదు. దీనివలన ఉపాధ్యాయులలో పలు అనుమానములు రేకెత్తుతున్నవి.

1. ఇటీవల సబ్జెక్టు కన్వర్షన్‌కు అంగీకరించిన ఉపాధ్యాయులు బదిలీలకు ఏ కేటగిరీలో బదిలీలు దరఖాస్తు చేసుకోవలెనో నిబంధనలలో పేర్కొనలేదు.
2. మంత్రి గారి సమక్షంలో జరిగిన చర్చలలో ప్రధానోపాధ్యాయులకు 5 పూర్తి సంవత్సరాలు గరిష్ట పరిమితిగా అనుమతిస్తామని చెప్పియున్నారు. కాని, ఉత్తర్వులలో 5 అకడమిక్ సం॥గా పేర్కొనడం జరిగింది. సరిచేయాలి.
3. ఈ ఉత్తర్వులలో మున్సిపల్ పరిధిలో గల పాఠశాలల్లో పనిచేసి బదిలీ అయిన వారికి మాత్రమే కోర్టు ఉత్తర్వుల ప్రకారం పాత స్టేషన్ పాయింట్లు ఇచ్చియున్నారు. అయితే మంత్రి గారి సమక్షంలో జరిగిన చర్చలలో రీ-అపార్షన్‌మెంట్‌కు గురైన వారందరికి పాత స్టేషన్ పాయింట్లు ఇస్తామని చెప్పియున్నారు. కాని, ఉత్తర్వులలో ఎటువంటి నిబంధన పేర్కొనలేదు.
4. ఒక పాఠశాలలో పోస్టు సర్‌ప్లస్ అయినపుడు 2 సం॥లలోపు రిటైర్‌మెంట్ అగు జూనియర్ ఉపాధ్యాయుడు ఉన్నపుడు తదుపరి జూనియర్‌ను రీ-అపార్షన్‌మెంట్‌కు గురి చేయడంపై నిబంధనలలో పేర్కొన లేదు.
5. భార్య / భర్తలలో స్కూల్ అసిస్టెంట్‌గా ఉన్నవారు 2017 బదిలీలలో స్పౌజ్ కేటగిరీ వినియోగించుకు న్నారు. వారి స్పౌజ్ హెడ్ మాస్టరుగా 5 సం॥ల సర్వీస్ పూర్తిచేసినారు. ఇటువంటి వారు స్పౌజ్ కేటగిరీ వినియోగించుకోవచ్చునా? స్పష్టత ఇవ్వగోరు చున్నాము.
6. 2022 బదిలీ ఉత్తర్వులు ఇచ్చినపుడు పొందిన మెడికల్ సర్టిఫికెట్లు, పిహెచ్ సర్టిఫికెట్లు ప్రస్తుత బదిలీల దరఖాస్తుకు జత పరచ వచ్చునా? స్పష్టత ఇవ్వగోరుచున్నాము.
7. ప్రిఫరెన్షియల్ కేటగిరీ నిబంధనలు నోట్-3నందు గత బదిలీలలో స్పెషల్ పాయింట్లు, ప్రిఫరెన్షియల్ కేటగిరీ వినియోగించుకుని 5/8 సం॥లు సర్వీస్ పూర్తి కాకుండా రీ-అపార్షన్‌మెంట్‌కు గురి అయినవారికి రీ-అపార్షన్‌మెంట్ పాయింట్లతోబాటు సంబంధిత బెనిఫిట్స్ మరోసారి వినియోగించుకొనుటకు అవకాశం ఇచ్చినారు. అయితే ప్రస్తుత స్టేషన్ పాయింట్లు ఇవ్వబడవని నిబంధనలో పేర్కొన్నారు. మంత్రి గారి సమక్షంలో జరిగిన చర్చలలో పాత స్టేషన్ పాయింట్లు ఇచ్చినపుడు మాత్రమే ప్రస్తుత స్టేషన్ పాయింట్లు ఇవ్వమని చెప్పియున్నారు. దీనిపై స్పష్టత ఇవ్వవలసిందిగా కోరుతున్నాము.
8. ప్రిఫరెన్షియల్ కేటగిరీకి సంబంధించి పేర్కొన్న 11 కేటగిరీలలో లేని వారు మెడికల్ గ్రౌండ్స్‌లో దరఖాస్తు చేసుకున్నట్లయితే ప్రజా ప్రయోజనాల రీత్యా ప్రిఫరెన్స్ ఇవ్వబడుతుందని ఉత్తర్వులలో పేర్కొన్నారు. ఎటువంటి సందర్భంలో ప్రత్యేకంగా పరిగణిస్తారు.
9. ఒక పాఠశాలలో 2 సం॥లలోపు రిటైర్ అగు ఉపాధ్యాయుడు, 80% అంగవైకల్యం కలిగిన మరొక ఉపాధ్యాయుడు ఉన్నారు. వీరిలో ఎవరు రీ-అపార్షన్‌మెంట్‌కు గురి అవుతారు. స్పష్టత నివ్వాలి.

పై అంశములకు సంబంధించి తగు క్లారిఫికేషన్ ఇవ్వవల సిందిగా కోరుతూ పాఠశాల విద్యాశాఖ కమీషనర్ & డైరక్టర్‌కు మే 23న ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

**26.05.2023**

ఐటిడిఏ పరిధిలోని పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు బదిలీలు నిర్వహించడానికి జిఓ 33 ఉత్తర్వులు ఇచ్చియున్నారు. అలాగే పాఠశాల విద్యలో పనిచేస్తున్న ఉపాధ్యాయ బదిలీలు కూడా నిర్వహించడానికి ఉత్తర్వులు ఇచ్చియున్నారు.

పాఠశాల విద్యాశాఖ ఇచ్చిన ఉత్తర్వులు ప్రకారం ఉపాధ్యాయ బదిలీలు మినిమమ్ '0' సర్వీస్, మాగ్జిమమ్ 8 సం॥లుగా నిర్ణయించారు. పాఠశాల విద్యాశాఖ ఇచ్చిన బదిలీల ఉత్తర్వులను గిరిజన ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు కూడా వర్తింప చేసేటట్లు తగు నిర్ణయం చేయవలసింది గాను అలాగే ప్రమోషన్ షెడ్యూల్ కూడా ప్రకటించవలసిందిగా కోరుతూ గిరిజన సంక్షేమ శాఖ కమీషనర్ & డైరక్టర్‌కు మే 26న ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

**27.05.2023**

జిఓ 47 ఉత్తర్వుల ప్రకారం ప్రస్తుతం జరుగుతున్న బదిలీల జిఓలో 8 అకడమిక్ సంవత్సరాలు ఒక స్టేషన్‌లో పనిచేసిన ఉపాధ్యా యుడు తప్పనిసరి బదిలీ కావాలని నిబంధన విధించియున్నారు. 8 అకడమిక్ సంవత్సరాలు లెక్కించుటకు కట్ ఆఫ్ తేదీ 18.11.2015 గా నిర్ణయించియున్నారు. ఈ నిబంధన కారణంగా 2015లో బదిలీ పొందిన ఉపాధ్యాయులకు తీవ్ర నష్టం వాటిల్లుతున్నది.

1. 2015లో బదిలీ అయిన ఉపాధ్యాయులు 01.11.2015 తేదీన ప్రస్తుత పాఠశాలలో చేరి యున్నారు. సదరు ఉపాధ్యాయులకు 8 సం॥లు పూర్తి కానప్పటికి 8 సం॥లు పూర్తి అయినట్టుగా పరిగణించి తప్పనిసరి బదిలీ చేయుట వలన 1 నుండి 1.5 స్టేషన్ పాయింట్లు కోల్పోతున్నారు.
2. 2015 తర్వాత బదిలీ అయి రీ-అపార్షన్‌మెంట్‌కు గురి అయిన వారికి పాత స్టేషన్ పాయింట్లు అదనంగా ఇచ్చుట వలన వారికంటే 2015లో బదిలీ అయిన వారికి అతి తక్కువ పాయింట్లు వచ్చుచున్నవి.

పై రెండు కారణాల రీత్యా 2015లో బదిలీ అయిన ఉపాధ్యాయులు మిగిలిన ఉపాధ్యాయులకంటే తక్కువ పాయింట్లు పొంది దూరప్రాంతాలకు బదిలీ కావలసిన పరిస్థితి ఏర్పడుతున్నది. కావున 2015లో బదిలీ అయిన వారికి 8 సం॥ల పూర్తి స్టేషన్ పాయింట్లు కేటాయించవలసిందిగా కోరుతున్నాము. లేని యెడల వారికి బదిలీలు 2015 అక్టోబర్ నెలలో జరిగి యున్నందున కట్-ఆఫ్ తేదీని 31.10.2015గా పరిగణించవలసిందిగా కోరుతూ పాఠశాల విద్యాశాఖ కమీషనర్ & డైరక్టర్‌కు మే 27న ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

## ఉపాధ్యాయులు సమాజాభివృద్ధికి కృషి చేయాలి

# మహిళా చైతన్య సదస్సు

సమాజంలో సామాజిక అంతరాల తొలగింపునకు మహాత్మా జ్యోతిరావుపూలే, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చూపిన బాటలో ఉపాధ్యాయులు మహిళా అభ్యున్నతితోపాటు సమాజాభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు, షేక్ సాబ్జీ పిలుపునిచ్చారు.

ఏలూరు యుటియఫ్ జిల్లా కార్యాలయంలో యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.సుభాషిణీ అధ్యక్షతన మహిళా చైతన్య సదస్సు జరిగింది.

ఈ సందర్భంగా ఎమ్మెల్సీలు మాట్లాడుతూ సమాజంలో అట్టడుగు వర్గాలకు విద్య అందిస్తున్న ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రాథమిక విద్యారంగాన్ని కావాలనే ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తూ నిర్వీర్యం చేస్తుందన్నారు. యుటియఫ్ కార్యకర్తలు విద్యార్థుల తల్లిదండ్రులను చైతన్యపరచి ఐక్యతతో ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.

"రాజ్యాంగం-సామాజిక న్యాయం" అనే అంశంపై ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ అంబేద్కర్ మన దేశానికి ప్రసాదించిన భారత రాజ్యాంగంలోని అనేక అంశాలకు నేటి ప్రభుత్వాలు తూట్లు పొడుస్తున్నాయన్నారు. సామాజిక స్పృహ కలిగిన కార్యకర్తలుగా ప్రజా చైతన్యంతో అన్ని వర్గాలను కలుపుకుని భారత రాజ్యాంగం, ప్రభుత్వ రంగాలను కాపాడుకోవడం కోసం పాటు పడాలన్నారు.

ముఖ్యవక్త ఐద్వా రాష్ట్ర ప్రధానకార్యదర్శి డి.రమాదేవి మాట్లాడుతూ మహిళలు లేనిదే ఏ అంశమూ లేదని, ఆ విధంగా మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని అన్నారు. ఉద్యమాల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం ద్వారా హక్కులు, రాయితీలు పొందినటు వంటి చరిత్ర ఉందని గుర్తు చేసారు. మహిళలు శ్రామిక చైతన్యంతో వర్గ పోరాటాల్లో పాల్గొని విజయాలు సాధించాలన్నారు.

సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షులు ఆర్.రవికుమార్, గౌరవాధ్యక్షులు ఎం.వి.శ్యాంబాబు, ప్రధానకార్యదర్శి పి.వి.నరసింహా రావు, అసోసియేట్ అధ్యక్షులు జి.వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శులు బి.అనురాధ, ఎస్.సుధారాణి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వి.కనకదుర్గ మాట్లాడారు. జిల్లా కోశాధికారి షేక్ ముస్తఫా అలీ వందన సమర్పణ చేసారు.

కవితలు

## ప్రమాద ఘంటికలు

ప్రజాసొత్తులు
ఎల్ఐసి,విశాఖ ఉక్కులు,
మన కళ్ళముంగిటే
కార్పొరేట్ సంస్థలకు
అంగళ్లో సరుకులౌతుంటే...
ఉద్యమించని పిడికిళ్ళు!
ప్రశ్నించే హక్కులకు
ఉక్కు సంకెళ్ల పడుతున్నప్పుడు...
మద్దతు నినదించని గొంతులు!
ప్రేమోన్మాదం
ముఖానయాసిడ్ దాడులు
పీకలపై కత్తులై
యదేచ్ఛగా యువతుల ప్రాణాల్ని
బలితీసుకుంటుంటే...
ఆలోచించని బాధ్యత!
పేదల్ని ఆదుకోలేని బ్యాంకులు
కోట్లాది రూపాయలు
కుబేరుల అప్పుల్ని
అలవోకగా కొట్టి పారేస్తుంటే...
నిలదీయలేని నిర్లక్ష్యం!
ప్రకృతి సంపదల్ని
కొందరు ఘనులు
గనుల్ని చేసి మింగేస్తుంటే...
మేల్కొని మందత్వం!
అన్నం పెట్టే రైతన్నలు
అప్పుల్లో కూరుకుపోయి
ఆత్మ త్యాగాలు చేసుకుంటుంటే...
గుడ్లప్పగిస్తున్న బేలతనం!
గాడి తప్పుతున్న విద్యా పరిరక్షణ కోసం
గురువులు రోడ్డున పడి
ఉద్యమాలు కడుతుంటే
సంఘీభావం తెలపని ఉదాసీనత్వం!
నిర్లక్ష్యం గుంతలై
రహదారుల మీద
మృత్యుఘోష మోగిస్తుంటే...
పట్టించుకోలేని వైనం!
కాయకష్టం కనికరించక
కుటుంబాలకు కుటుంబాల ప్రాణాలు
గాల్లో దూదిపింజలైపోతుంటే....
కినుకవహిస్తున్న మౌనం!
నిజంగా జాతికి విద్రోహం!
సామాజిక బాధ్యతారాహిత్యం
భావి భవితకు వినాశనం,
తస్మాత్ జాగ్రత్త!

**- చిలుకూరి శ్రీనివాసరావు,**
కడియం మండలం,తూర్పుగోదావరి జిల్లా

# ప్రజాతంత్ర హక్కులని కాపాడుకుందాం...




రాజ్యాంగం ద్వారా సంక్రమించిన లౌకికవాదం, ప్రజాస్వామ్యం ,ప్రశ్నించే తత్వం వంటి ప్రజాతంత్ర హక్కుల్ని, మౌలిక విలువలను కాపాడుకునే విధంగా ఉపాధ్యాయులు సమాజాన్ని ప్రభావితం చేయాలని యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు కోరారు.

చిత్తూరు జిల్లా పలమనేరులో నూతన యూటీఎఫ్ ప్రాంతీయ కార్యాలయాన్ని మే 13న ఎన్. వెంకటేశ్వర్లు ప్రారంభించారు. అమర జీవులైన చెన్నుపాటి లక్ష్మయ్య దాచురి రామిరెడ్డి అప్పారి వెంకటస్వామి గార్లకు నివాళులు అర్పించారు. అనంతరం యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి కృష్ణమూర్తి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఎన్. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మన రాజ్యాంగం ఈ దేశంలో భిన్నత్వంలో ఏకత్వం సాధించడానికి, రాజ్యాంగాన్ని సక్రమంగా అమలు చేయడం ద్వారా దేశంలో సమైక్య జీవనం సాధ్యమవుతున్నది పాలకుల అర్థం చేసుకోవాలని తెలియజేసారు.

రాష్ట్ర కార్యదర్శి టి. రఘుపతి రెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ ఈ వేసవి సెలవులు ముగిసే లోపు బదిలీలు, ప్రమోషన్ నిర్వహించాలని కోరారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎస్ నాయుడు మాట్లాడుతూ 2500 రూపాయల అదనపు వేతనంతో ఇచ్చిన ప్రమోషన్లను కొనసాగించాలని, 2500 వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు సోమశేఖర్ నాయుడు, జివి రమణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిపి ప్రకాష్, దీనావతి, జిల్లా కోశాధికారి ప్రసన్నకుమార్, జిల్లా కార్యదర్శిలు కృష్ణమూర్తి,ఏకాంబరం, మణిగండన్, ఐక్య ఉపాధ్యాయ కన్వీనర్ రమణ, వివిధ ప్రజా సంఘాల నాయకులు ఓబుల్ రాజు, కుమార్ స్వామి రెడ్డి, మునిరాజా, సీనియర్ నాయకులు గురుమూర్తి, పాపయ్య, నాగభూషణం, అంజప్ప, పురుషోత్తం కన్నయ్య, రామచంద్ర, డివిజన్ నాయకులు దయానంద, భాస్కరయ్య, షణ్ముగం, పార్థసారథి, సుబ్రహ్మణ్యం, చెన్నకేశవులు, గుణశేఖర్ రెడ్డి, ఆరిఫ్, రామ్మోహన్, వెంకటేశ్వర్ రెడ్డి, నిర్మల, రవికుమార్, ఈశ్వర ప్రసాద్, శ్రీనివాసులు, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# సమావేశాలు

## పల్నాడు

### ఉపాధ్యాయులను ఆందోళనకు గురి చేయడం సరికాదు

వేసవి సెలవుల్లో సైతం ఉపాధ్యాయులను ఆందోళనకు గురి చేయడం సరికాదని యుటిఎఫ్ పల్నాడు జిల్లా అధ్యక్షులు పి.ప్రేమ్ కుమార్ తెలియజేశారు. స్థానిక వినుకొండ యూటీఎఫ్ కార్యాలయం లో నియోజకవర్గస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం మే 14న జిల్లా కార్యదర్శి ఎం రవిబాబు అధ్యక్షతన జరిగింది.

ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పి.ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ విద్యాశాఖ వెకేషన్ డిపార్ట్మెంట్ అని వేసవి సెలవుల్లో సైతం నాడు నేడు పనులతో, బోధనేతర కార్యక్రమాలు ఎక్కువయ్యాయని అన్నారు. గత విద్యా సంవత్సరంలో చాలామంది ఉపాధ్యాయులు నాడు-నేడు పనులతో తీవ్ర ఒత్తిడికి గురై మరణించారని తెలియజేశారు.

ఈ వేసవి సెలవులలోనే ఉపాధ్యాయ బదిలీల ప్రక్రియ పూర్తి చేయాలని, సిఫార్సు బదిలీలు మరియు డిప్యూటేషన్ల రద్దు చేయాలని కోరారు. ఈ సమావేశంలో వినుకొండ ప్రాంతీయ శాఖల కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఆఫీస్ బేరర్స్ సమావేశం

పల్నాడు జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం మే 29న జిల్లా యుటియఫ్ కార్యాలయం నర్సరావుపేటనందు జిల్లా అధ్యక్షులు పి.ప్రేమ్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగింది. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జి.విజయసారధి కార్యదర్శి నివేదికను ప్రవేశ పెట్టారు. సమావేశంలో సహాధ్యక్షులు జి.మోహనరావు, భాగేశ్వరి, కోశాధికారి వాల్యానాయక్, జిల్లా కార్యదర్శులు ఆర్.అజయ్‌కుమార్, వి.నాగేశ్వర రావు, సిహెచ్.శ్రీనివాసరావు, టి.వెంకటేశ్వర్లు, ఖాసీం పీరా తదితరులు పాల్గొన్నారు.

## కడప

### శాశ్వత ప్రాతిపదికన జెఎల్, పిజిటి నియామకాలు చేపట్టాలి

రాష్ట్ర ప్రభుత్వం అప్‌గ్రేడ్ చేసిన ప్లస్ టు పాఠశాలల్లో రెగ్యులర్ ప్రాతిపదికన పదోన్నతులు చేపట్టి జేఎల్, పీజీటీగా నియామకం చేపట్టాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి,లక్ష్మీ రాజా, జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబు లు డిమాండ్ చేశారు.

మే 15న కడప యుటిఎఫ్ భవన్లో ఏర్పాటుచేసిన ప్రాంతీయ మండలాల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా లక్ష్మీ రాజా, విజయ కుమార్, మహేష్ బాబులు మాట్లాడుతూ నూతన జాతీయ విద్యా విధానం అమలులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఫౌండేషన్ ప్లస్ ఉన్నత పాఠశాలలో పాఠశాల సహాయకులకు పదోన్నతులు నిర్వహించి జూనియర్ లెక్చరర్ గా, పిజిటిలుగా నియామకాలు చేపట్టాల్సి ఉండగా, అందుకు భిన్నంగా ఒక ఇంక్రిమెంటు మంజూరు చేస్తూ పాఠశాల సహాయకుల హోదాలో ప్లస్ టు బోధించాలనటం విడ్డూరంగా ఉందన్నారు. రెగ్యులర్ ప్రాతిపదికన పదోన్నతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. డిమాండ్ చేశారు. గౌరవ వేతనాలు, ఒక ఇంక్రిమెంట్ల పేరుతో చేపట్టే విధానాన్ని ప్రతిఘటిస్తామన్నారు.

# జిల్లాల ప్రాతినిధ్యాలు

**పల్నాడు**

### వివిధ సమస్యలపై

పల్నాడు జిల్లాలో పనిచేస్తున్న ఉపాధ్యాయ సమస్యలపై మే 29న యుటియఫ్ పల్నాడు జిల్లా కమిటీ జిల్లా విద్యాశాఖాధికారి కె.శామ్యూల్‌కు వినతిపత్రం అందజేసింది. ఉపాధ్యాయ సమస్యలు వెంటనే పరిష్కరించాల్సింది జిల్లా విద్యాశాఖాధికారితో చర్చించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పి.ప్రేమ్‌కుమార్, జి.విజయసారథి, జిల్లా కార్యదర్శులు ఆర్.అజయ్‌కుమార్, వి. నాగేశ్వరరావు, సిహెచ్.శ్రీనివాసరావు, టి.వెంకటేశ్వర్లు, ఖాసీపీరా తదితరులు పాల్గొన్నారు.

**కడప**

### పదోన్నతులు మాన్యువల్ గా నిర్వహించాలి

విద్యాశాఖ లో నిర్వహిస్తున్న పదోన్నతుల ప్రక్రియను వెబ్ కౌన్సిలింగ్ ద్వారా కాకుండా మాన్యువల్ గా నిర్వహించాలని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు కడప జిల్లా డీఈవో రాఘవరెడ్డి గారిని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

ఈ సందర్భంగా వారు వెబ్ కౌన్సిలింగ్ ద్వారా పదోన్నతులు నిర్వహించడం వలన ఉపాధ్యాయులు ఏ ప్రాంతానికి వెళ్లవలసి వస్తుందోనన్న భయాందోళనలతో పదోన్నతులను నిరాకరిస్తున్నారని తెలిపారు. ఈ విషయమై డిఈవో రాఘవరెడ్డి గారు సమస్యను ఉన్నతాధికారులకు నివేదించి పరిష్కారం కోసం కృషి చేస్తానని యుటిఎఫ్ నాయకులకు తెలిపారు.

కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు రవికుమార్ జిల్లా ట్రెజరర్ దావుద్దీన్ నాయకులు కరీముల్లా కిరణ్ కుమార్ శ్యాంసుందర్ ప్రకాష్ సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

**కర్నూలు**

### ప్రమోషన్లలో గందరగోళం నివారించాలి

జిల్లాలో ప్రస్తుతం జరుగుతున్న పదోన్నతుల్లో తీవ్ర గందరగోళం ఏర్పడిందని ఉపాధ్యాయులలో ఏర్పడిన ఈ గందరగోళాన్ని నివారించాలని జిల్లా విద్యాశాఖ అధికారి వి.రంగారెడ్డికి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జె. ఎల్లప్ప ఎస్.ఎం.జయరాజు ప్రాతినిధ్యం చేసారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 27న అన్ని సబ్జెక్టులలో పదోన్నతులు పొందిన ఫైనల్ సీనియార్టీ లిస్టు అని డిఈవో అధికారిక వెబ్సైట్లో ప్రకటించిన లిస్టులో పేరు ఉన్న కొందరు ఉపాధ్యాయుల పేర్లు ఈరోజు మండల విద్యాధికారులకు పంపిన లిస్టులో లేకపోవడంతో ఉపాధ్యాయులు తీవ్ర గందరగోళానికి అవుతున్నారు మరి కొంతమంది ఉపాధ్యాయులు ప్రమోషన్ కొరకు నాట్ విల్లింగ్ ఇస్తే ఈరోజు ప్రకటించిన లిస్టులో ప్రమోషన్ పొందినట్లు మండల విద్యాధికారులకు పేర్లుపంపించారు అనగా జిల్లాలో ప్రమోషన్లు ఎవరికి వస్తున్నాయో ఎవరికి రావడం లేదు అర్థంకాని పరిస్థితిలో ఉపాధ్యాయులు ఉన్నారు కనుక ప్రమోషన్ కు నాట్ విల్లింగ్ ఇచ్చిన ఉపాధ్యాయుల పేర్లను తొలగించి విల్లింగ్ ఉన్న ఉపాధ్యాయులకు అందరికీ ప్రమోషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు

బదిలీలకు సంబంధించిన గ్రీవెన్స్ అన్ని క్లియర్ చేయాలని బదిలీలలో ఏ ఒక్క ఉపాధ్యాయునికి నష్టం జరగకుండా చూడాలని కోరారు.

### రచయితలకు ఆహ్వానం

సృజనాత్మకత, అభ్యుదయ భావజాలం కల్గిన రచనలను ఐక్య ఉపాధ్యాయ పాఠకులకు అందించాలనే లక్ష్యంతో కథలు, వ్యాసాలు, కవితలు పంపవలసిందిగా రచయితలను ఆహ్వాని స్తున్నాము. సామాజిక వాస్తవాన్ని ప్రతిబింబించే ఏ అంశాన్నైనా వస్తువుగా తీసుకుని రచనలు పంపండి.

అనుకరణ, అనువాదం కాకుండా స్వీయ రచన అయి వుండాలి. హామీ పత్రం జతపరచండి. ప్రచురనార్హమైన రచనలను సమయానుకూలంగా "ఐక్యఉపాధ్యాయ"లో ప్రచురిస్తాము. రచనతోపాటు రచయిత ఫోటో, చిరునామా, ఫోన్ నంబర్ పంపండి. **- సంపాదకవర్గం, ఐక్యఉపాధ్యాయ**

**మీరు పంపవలసిన చిరునామా : యుటియఫ్ ఆఫీస్, 27-31-11, పాలపర్తివారి వీధి, గవర్నర్‌పేట, విజయవాడ - 520002.**

**మెయిల్ :** ikyopadhyaya1975@gmail.com

### ఉపాధ్యాయులకు ఆహ్వానం

పాఠశాలలో బోధన ఉపాధ్యాయుల ప్రథమ కర్తవ్యం. ఆ బోధన ఎంత సులువుగా ఉంటే విద్యార్థులు అంత తేలికగా అర్థం చేసుకో గలుగుతారు. అందువలన పాఠ్యాంశములలోని అంశాలను ఎంత సులువుగా బోధించవచ్చునో వివరిస్తూ వ్రాయగలిగే ఉపాధ్యాయులకు ఇదే మా ఆహ్వానం.

ఏదైనా ఒక పాఠ్యాంశాన్ని తీసుకొని (సబ్జెక్ట్ ఏదైనాసరే) దానిని సులభంగా విద్యార్థులకు ఎలా బోధించవచ్చునో చిత్రపటాలతో సహా వివరించండి. మీరు పంపే పాఠ్యాంశం రెండు పేజీలకు మించరాదు.

మీరు పంపే పాఠ్యాంశాలు ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ఉపయుక్తంగా ఉండిన పక్షంలో ఐక్యఉపాధ్యాయ పత్రికలో ప్రచురిస్తాం.

**మీరు పంపవలసిన చిరునామా : యుటియఫ్ ఆఫీస్, 27-31-11, పాలపర్తివారి వీధి, గవర్నర్‌పేట, విజయవాడ - 520002.**

**మెయిల్ :** ikyopadhyaya1975@gmail.com

# దాచూరి వర్ధంతి సభ

**డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ**

డా.బి.అర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేటలో దాచూరి రామిరెడ్డి వర్ధంతి సభ జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆడిట్ కమిటి సభ్యులు టి.విజయ కృష్ణ, జిల్లా కార్యదర్శులు జి.వి.రమణ, వై.మురళి, మండల ప్రధాన కార్యదర్శి జి.రామ్ కుమార్, గౌరవ అధ్యక్షులు ఎన్.రామ సుందర రావు,పూర్వ గౌరవ అధ్యక్షులు వై.సత్తి రాజు సహ అధ్యక్షురాలు వై.జయావతి, పి.భాస్కర శాస్త్రి, చొడే మూర్తి, బి.ఎస్.రామకృష్ణ, ఎ.మౌళీ, ఐ.ఎస్.వి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**ఏలూరు**

యుటిఎఫ్ ఉద్యమ నిర్మాత దాచూరి రామి రెడ్డి గారి ఏడవ వర్ధంతి సభ యుటిఎఫ్ జిల్లా కేంద్ర కార్యాలయంలో ఏలూరులో జిల్లా అధ్యక్షులు ఆర్. రవికుమార్ గారు అధ్యక్షతన జరిగినది ఈ సమావేశంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ షేక్ సాబ్జి పాల్గొన్నారు దాచూరి రామిరెడ్డి గారి చిత్రపటానికి పూలమాల తో ఆవిష్కరించారు. సాబ్జి మాట్లాడుతూ దాచూరి రామి రెడ్డి గారు ఉపాధ్యాయ ఉద్యమ రెండవ తరం నాయకుడని ఆయన నిబద్ధత కలిగిన నిస్వార్థమైన నేతని 16 సంవత్సరాల సర్వీసుని సంఘం కోసం త్యాగం చేసిన మహోన్నతమైన వ్యక్తి అని కొనియాడారు ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి బి సుభాషిని జిల్లా కోశాధికారి ముస్తఫాలి జిల్లా కార్యదర్శులు ఈ శివశంకర్ ఎన్. రాంబాబు ఎస్. సుధారాణి జిల్లా ఆడిట్ కమిటీ మెంబర్ రంగమోహన్ జిల్లా మండల నాయకత్వం పాల్గొన్నారు.

**నెల్లూరు**

ఉపాధ్యాయ ఉద్యమ నేత మాజీ ఎమ్మెల్సీ దాచూరి రామిరెడ్డి గారి వర్ధంతి సభ మే 2వ తేదీన నెల్లూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో యుటియఫ్ నెల్లూరు జిల్లా కార్యాలయం నందు నిర్వహించబడింది. ఈ కార్యక్రమములో యుటియఫ్ సీనియర్ నాయకులు పి. బాబురెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు ఎన్. వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శి ఎన్.నవకోటేశ్వ రావు, సీనియర్ నాయకులు కొండాచారి, శ్రీహరి, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు వి.వి.శేషులు, సి.హెచ్.చలపతి శర్మ, అసోసి యేట్ అధ్యక్షులు ఎం.సి. అచ్చయ్య, ఎ.విజయ్ కుమారి, కోశాధికారి ఎ.మురళీధర్ రావు మరియు యుటియఫ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈ సభలో యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వెంకటేశ్వరావు మాట్లాడుతూ రామిరెడ్డి గారి గురించి చెప్పుకోవడం అంటే యుటియఫ్ ఉద్యమ చరిత్రను చెప్పుకోవడమే రామిరెడ్డి గారు తన జీవితాన్ని యుటిఎఫ్ ఉద్యమానికి ఉపాధ్యాయ సంక్షేమానికి సంఘ నిర్మాణానికి అంకితం చేశారు.

యుటియఫ్ సీనియర్ నాయకులు పి.బాబురెడ్డి మాట్లాడుతూ రామి రెడ్డి గారు సంఘ నిర్మాణంలో ఎంతోమంది కార్యకర్తలను తయారు చేశారు. రామిరెడ్డి గారు సమయపాలన ఆర్థిక క్రమశిక్షణ ప్రభుత్వ ఉత్తర్వులు మీద అవగాహన వారికి పెట్టిన పేరు అని కొనియాడారు. రామిరెడ్డి గారికి నివాళులర్పించటము అంటే సంఘ నిర్మాణంలో కార్యకర్తలు చైతన్యంగా ఉద్యమాల్లో పాల్గొనటమే అని తెలియజేశారు. అలాగే నెల్లూరు జిల్లాలో కావలి, బుచ్చిరెడ్డిపాలెం, ఆత్మకూరు, ఉదయగిరి, కందుకూరు, పొదలకూరు ప్రాంతీయ కేంద్రాలలో దాచురి రామిరెడ్డి గారి 4వ వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.

---

**కవిత**

### అక్షర కర్షకుడతడు...

భావిచరిత్రలకు
నాంది పలకడానికి
నల్లబల్లపై ఉదయిస్తున్నాడతడు

భావి మేధస్సులకు
పుట్టుక నివ్వడానికి
తరగతి గదిలో విశ్వాన్ని
మోస్తున్నాడతడు

అతడి పాఠం
సూర్యకిరణమై స్పర్శిస్తుంటే
లేత మస్తిష్కాలు వికసిస్తున్నాయి

అతడి కంఠం
జ్ఞాన కంఠీరవమై గర్జిస్తుంటే
విద్యాలయాలు ప్రతిధ్వనిస్తున్నాయి

మనోఫలకాలపై విద్యల సేద్యం చేసే
అక్షర కర్షకుడతడు..
ఉనికికి ఉన్నతినిచ్చే ఉపాధ్యాయుడతడు ..

**- బిబిటి సుందరతేజశ్విని**
దత్తిరాజేరు (మం), విజయనగరం

# ప్రశ్నోత్తరాలు

నిర్వహణ : టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వరరావు
రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్
Mail ID : ikyopadhyaya1975@gmail.com



**ప్రశ్న** : వేసవి సెలవులకు ముందుగాని, తరువాత గాని పాఠశాల కు హాజరైతే సరిపోతుందా? ఒకవైపు హాజరు కాకుంటే ఏ సెలవు పెట్టుకోవాలి?

**- ఎన్.రమేష్,** ప్రకాశం

**జవాబు** : ఆం.ప్ర. సెలవు నిబంధనలు 1933 రూల్ నం. 12 మరియు 22ఎ ప్రకారం మరియు పాఠశాల విద్యాశాఖ కమీషనర్ ఉత్తర్వులు L.Dis.No.1933/G3/83, Dt.30.03.1984 ప్రకారం వేసవి సెలవులలో కలిపి హాఫ్ డే లీవ్ / ఎరెండు లీవ్ / ఎక్స్‌ట్రార్డనరీ లీవ్‌లలో ఒకటి పెట్టు కొనవచ్చు. కావున వేసవి సెలవులకు ముందుగాని, పాఠశాల పున:ప్రారంభం రోజునగాని ఒక రోజు హాజరైతే సరిపోతుంది.

**ప్రశ్న** : గ్రేడ్-2 ప్రధానోపాధ్యాయుల పదోన్నతికి డిపార్ట్‌మెంట్ పరీక్షల నుండి మినహాయింపు ఉందా?

**- కె.రామచంద్రరావు,** అనంతపురం

**జవాబు** : జిఓ ఎంఎస్ నం. 23 పాఠశాల విద్య; తేదీ. 28.01.2019 ప్రకారం 50 సం॥లు వయస్సు నిండిన వారికి పదోన్నతులలో శాఖాపరమైన పరీక్షల నుండి మినహాయింపు వర్తిస్తుది.

**ప్రశ్న** : పెన్షనర్ అంత్యక్రియ ఖర్చు రూ. 25,000/-లు మాత్రమే ఆర్‌పిఎస్-2022లో చెల్లిస్తున్నారు. సరైనదేనా?

**- ఎస్.నాగేశ్వరరావు,** తిరుపతి

**జవాబు** : సరి అయినదే. ఆర్‌పిఎస్-2022లో ఇచ్చిన ఉత్తర్వులు జిఓ ఎంఎస్ నం. 105 ఫైనాన్స్; తేది. 11.05.2022 ప్రకారం పెన్షనర్ అంత్యక్రియల ఖర్చులు రూ. 25,000/-లు మాత్రమే చెల్లించాలని వున్నందున రూ. 25,000/-లు మాత్రమే చెల్లిస్తారు.

**ప్రశ్న** : ఆర్‌సిపిఎస్-2022లో కొత్తగా ఇచ్చిన 30 సం॥ల స్కేలుకు అదనపు అర్హతలు ఏవైనా కావాలా?

**- జి.కృష్ణమోహన్,** ఏలూరు

**జవాబు** : ప్రత్యేక అర్హతలు ఏమి అవసరం లేదు. 24 సం॥ల స్కేలు పొందిన వారికి 30 సం॥ల సర్వీసు నిండిన పిదప అదే స్కేలులో ఒక ఇంక్రిమెంట్ ఇవ్వబడుతుంది.

**ప్రశ్న** : ఒక ఉపాధ్యాయుడు 16.06.2004లో ఎస్‌జిటిగా చేరాడు. మరొక ఉపాధ్యాయుడు 18.10.2009లో ఉద్యోగంలో చేరాడు. వారిద్దరికి ఒకే రోజు పదోన్నతి వచ్చింది. వీరిద్దరిలో ఎవరు సీనియర్ అవుతారు?

**- సిహెచ్.విజయలక్ష్మి,** విశాఖ

**జవాబు** : ఆ ఇద్దరు ఉపాధ్యాయులకు ఒకేసారి పదోన్నతి వచ్చినందున ఎస్‌జిటి కేడరులో ఎవరు సీనియర్ అయితే వాళ్ళే సీనియర్ అవుతారు. కావున ఎస్‌జిటి క్యాడర్‌లో 16.06.2004లో చేరిన ఉపాధ్యాయుడు సీనియర్ అవుతారు.

**ప్రశ్న** : పదోన్నతి ఉత్తర్వులలో కొందరికి ప్రమోషన్ అని, కొందరికి అపాయింట్‌మెంట్ బై ట్రాన్స్‌ఫర్ గత ఉత్తర్వులలో ఇవ్వటం జరిగింది. అంటే ఏమిటో వీటి మధ్యగల తేడా ఏమిటో తెలియజేయగలరు.

**- ఎ.గోపాలకృష్ణ, విజయవాడ**

**జవాబు** : ఒకే సర్వీస్ రూల్స్ పరిధిలో క్రింది పోస్ట్ నుండి పై పోస్టుకు పదోన్నతి పొందితే ప్రమోషన్ అని పేర్కొం టారు. ఒక సర్వీస్ రూల్స్ పరిధిలోని క్రింది పోస్టు నుండి మరొక సర్వీస్ రూల్స్‌లోని పై పోస్టుకు పదోన్నతి పొందితే అపాయింట్మెంట్ బై ట్రాన్స్ఫర్ అని ఇస్తారు. ఉదా॥ సెకండరీగ్రేడ్ ఉపాధ్యాయుని నుండి స్కూల్ అసిస్టెంట్‌గా పదోన్నతి లభిస్తే (రెండు కూడా ఆంధ్ర ప్రదేశ్ స్కూల్ ఎడ్యుకేషన్ సబార్డినేట్ సర్వీస్ రూల్స్) ప్రమోషన్ అని ఇస్తారు. స్కూల్ అసిస్టెంట్ నుండి(ఆంధ్ర ప్రదేశ్ స్కూల్ ఎడ్యుకేషన్, సబార్డినేట్ సర్వీస్ రూల్స్) నుండి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయునిగా పదోన్నతి (ఆంధ్రప్రదేశ్ స్కూల్ ఎడ్యుకేషన్ సర్వీస్ రూల్స్) పొందితే అపాయింట్మెంట్ బై ట్రాన్స్ఫర్ అని ఇస్తారు.

## ఐక్యఉపాధ్యాయ పత్రిక చందా రేట్లు

| | | |
|---|---|---|
| సంవత్సరం చందా | రూ. | 200.00 |
| 2 సం॥ల చందా | రూ. | 375.00 |
| అర్ధ దశాబ్ది చందా (5 సం॥లు) | రూ. | 850.00 |

## ఐక్యఉపాధ్యాయలో ప్రకటన రేట్లు

| | | |
|---|---|---|
| 4వ కవర్ పేజీ (కలర్) | రూ. | 30,000.00 |
| 2,3 కవర్ పేజీ (కలర్) | రూ. | 20,000.00 |
| లోపలి పేజీ (బ్లాక్ & వైట్) | రూ. | 10,000.00 |
| ॥ అప్షనల్ | రూ | 11,000.00 |

# శిక్షణా తరగతులు

## బదిలీలు, ప్రమోషన్ షెడ్యూల్ వెంటనే ప్రకటించాలి

వేసవి సెలవులు ముగించేలోపే బదిలీలు, ప్రమోషన్లు నిర్వహిస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం వెంటనే బదిలీలు, ప్రమోషన్స్ షెడ్యూల్ ప్రకటించాలని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్.వెంకటేశ్వర్లు, కె.ఎస్.ఎస్. ప్రసాద్ డిమాండ్ చేశారు.

మే 15న విజయవాడలో ప్రాంతీయ స్థాయి వర్క్‌షాప్ విజయవాడ ఆఫీస్‌లో జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బదిలీలపై విధి విధానాలను వెంటనే ప్రకటించాలని, బదిలీలపై మార్పులు చేర్పులపై సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి షెడ్యూలు ఖరారు చేయాలని కోరారు. గతంలో ఇచ్చినటువంటి ప్రమోషన్స్ రద్దు చేయడం వల్ల వర్క్ అడ్జస్ట్‌మెంట్ పేరుతో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఇస్తానన్న రూ.2500లు ఇంతవరకు చెల్లించకపోవడం సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వెంటనే సదరు ఉపాధ్యాయులకు రూ.2500 చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రమోషన్‌కి సంబంధించి ఒక స్పష్టమైన విధానాన్ని ప్రకటించాలని కోరారు. ఒక ఇంక్రిమెంటు, రూ.2500లు, వర్క్ అడ్జస్ట్‌మెంట్ పేరుతో గత నిబంధనలు అన్నిటినీ ప్రక్కన పెట్టి కొత్త విధానాన్ని రూపొందించి తాత్కాలిక ప్రాతిపదికన ప్రమోషన్లు ఇచ్చే ప్రక్రియను నిలుపుదల చేయాలని కోరారు. ప్లస్ టు పాఠశాలల్లో అధ్యాపకులు నియామకాల కోసం నోటిఫికేషన్ ఇచ్చారని, దీనిలో ఒక ఇంక్రిమెంట్ మాత్రమే ఇస్తారని ప్రకటన చేయటం సరైనది కాదని తెలిపారు. ఈ ప్రమోషన్స్ తాత్కాలికమా శాశ్వత ప్రాతిపదికమా అనే అంశాన్ని కూడా ప్రభుత్వం స్పష్టం చేయాలని కోరారు. ప్రమోషన్స్‌పై గతంలో ఉన్న నిబంధనలన్ని పక్కనపెట్టి కొత్త, కొత్త విధానాలను రూపొందించి ఉపాధ్యాయులకి తాత్కాలిక ప్రాతిపదికన ఇస్తున్నటువంటి ప్రమోషన్లను స్థానంలో శాశ్వత ప్రాతిపదికన ప్రమోషన్ ఇవ్వాలని కోరారు.

ఈ సమావేశంలో యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షురాలు ఎ.ఎన్.కుసుమకుమారి, రాష్ట్ర కార్యదర్శి ఎస్.పి. మనోహరకుమార్, కె.ఏ.ఉమామహేశ్వరరావు, టి.అన్నారాము, బి.శుభాషిణి, ఐక్యఉపాధ్యాయ పత్రిక ప్రధాన సంపాదకులు ఎన్.కుమార్‌రాజా, యుటిఎఫ్ ప్రచురణల విభాగం చైర్మన్ ఎం.హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

**ఏలూరు**

### ఉద్యమ శిక్షణా తరగతులు

ఏలూరు జిల్లా ఉద్యమ శిక్షణా తరగతులు స్థానిక యుటియఫ్ జిల్లా కార్యాలయమందు మే 1న జరిగినాయి. ఈ శిక్షణా తరగతుల ను జిల్లా సహాధ్యక్షులు జి.వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమమునకు రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ అతిథులుగా హాజరైనారు. శిక్షణా కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బి.సుభాషిణి, జిల్లా అధ్యక్షులు ఆర్.రవికుమార్, గౌరవాధ్యక్షులు ఎం.వి.శ్యాంబాబు, కోశాధికారి ముస్తాఫాలీ, ఆడిట్ కమిటీ సభ్యులు రంగమోహన్ శిక్షకులుగా వ్యవహరించారు.

విద్యారంగ పరిణామాలు-సంఘ నిర్మాణం గురించి వివరించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు ప్రసంగిస్తూ ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేసే ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాడి విద్యారంగ పరిరక్షణకు కృషి చేయాలని అన్నారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ మాట్లాడుతూ ఎప్పటికప్పుడు వస్తున్న విద్యారంగ సమస్యలను అధ్యయనం చేస్తూ విద్యాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎస్.పి.మనోహర్‌కుమార్, ఎన్.టి.ఆర్.జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాసరావు, జిల్లా కోశాధికారి ముస్తఫాలీ, జిల్లా కార్యదర్శులు, రాష్ట్ర కౌన్సిలర్స్, ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎం.వి. భేతళరావు, మండలాల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పాల్గొన్నారు.

**చిత్తూరు**

### విద్యారంగం ప్రైవేటీకరణకు దారి తీసే జీవో 117 ని రద్దు చేయాలి

పాఠశాలల విలీనం ఉపాధ్యాయుల కుదింపుకు దారితీస్తున్న జీవో నెంబర్ 117 ను రద్దు చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. చిత్తూరు జిల్లా చౌడేపల్లి మండలం పుదిభట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి శిక్షణ తరగతులు జరిగాయి. ఈ శిక్షణ తరగతుల సందర్భంగా ఎన్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జీవో నెంబర్ 117 ద్వారా ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం అవుతాయని, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని ,అంతిమంగా ప్రపంచ స్థాయి విద్యార్థిగా విద్యార్థి తయారవుతాడని, నైపుణ్యత బోధన జరుగుతుందని ప్రభుత్వం చెప్పిందని తెలిపారు.కానీ ఆచరణలో విద్యార్థులకు నాణ్యమైన

బోధన రాకపోగా 3,4,5 తరగతుల విలీనం వల్ల 12 వేలకు పైగా ఒకే ఉపాధ్యాయుల పాఠశాలలుగా మారడం వల్ల ,ఆ పాఠశాల లలో చదువుతున్న విద్యార్థులకు ఎలా నాణ్యమైన విద్య అందుతుందో చెప్పాలని డిమాండ్ చేశారు. యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి టి.రఘుపతి రెడ్డి మాట్లాడుతూ సిపిఎస్ రద్దు చేసి పాతపెన్షన్ విధానం ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి సోమశేఖర నాయుడు, జీవి రమణ మాట్లాడుతూ రాష్ట్రం లో ఎక్కడలేని విధంగా చిత్తూరు జిల్లా లో 12 సంవత్సరాల స్కేల్ మంజూరు కు పిఏటి పాస్ కావాలని నిబంధన పెట్టడం నిబంధనలకు విరుద్ధం అని విమర్శించారు. ఇప్పటికైనా 12 సంవత్సరాల స్కేల్ జిల్లా ట్రెజరరీ అధికారులు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు పి ఆర్ మునిరత్నం, ఎస్. రెహానా బేగం, కోశాధికారి కె. ప్రసన్న కుమార్, జిల్లా కార్యదర్శులు సి. జగన్మోహన్ రెడ్డి, కె.రెడ్డెప్ప నాయుడు, ఎన్. మనిగండన్, డి. ఏకాంబరం, బి. ఈశ్వర్ మహేంద్ర, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె. దీనావతి, సిపి ప్రకాష్, ఎస్ పి బాషా, నాయకులు సి. వెంకటేశ్వర రెడ్డి, ఎం. పార్థ సారథి, కె. సరిత, ఎన్ శశికుమార్, ఎం. మోహన్, బాబూ రమేష్, పి. వెంకట రమణ, వేణుగోపాల్, శంకర్ రెడ్డి, రెడ్డెప్ప, ఈశ్వరయ్య లతో పాటు జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**నెల్లూరు**

## రాష్ట్రస్థాయి ప్రాంతీయ వర్క్ షాప్

చిత్తూరు, తిరుపతి, నెల్లూరు, ప్రకాశం, జిల్లాల ఆఫీస్ బేరర్స్ తో రాష్ట్రస్థాయి ప్రాంతీయ వర్క్ షాప్ జట్టి శేషారెడ్డి ట్రస్ట్ భవనం నెల్లూరు నందు నిర్వహించబడింది.ఈ వర్క్ షాప్ నందు యుటియఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎస్ ప్రసాద్, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కె.శ్రీనివాసరావు పాల్గొని యుటియఫ్ నిబంధనావళి అందులో ప్రాథమిక కమిటీల నిర్మాణం, కమిటీల ఏర్పాటు మొదలగు అంశాల పట్ల నాయకత్వానికి అవగాహన కలిగించడం జరిగింది.

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ సంఘానికి ప్రాథమిక కమిటీలు పునాది కమిటీలు, వాటిని బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉన్నది. ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ఐక్యతకు ఈ కమిటీ దోహదపడుతుంది, అన్ని కార్యక్రమాలు ప్రాథమిక కమిటీల ఆధ్వర్యంలో నిర్వహించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు ఎన్.నవకోటేశ్వరరావు, టి.రఘుపతి రెడ్డి, ఎస్.ఎస్.నాయుడు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వీవీ శేషులు, చలపతి శర్మ, జీజే రాజశేఖర్, కె.ముత్యాల రెడ్డి, జి.వి.రమణ, రవి మరియు జిల్లాల నాయకత్వం పాల్గొన్నారు.

**తిరుపతి**

## విజయవంతమైన తిరుపతి జిల్లా ఉద్యమ శిక్షణా తరగతులు

తిరుపతి జిల్లా యుటిఎఫ్ కార్యాలయంలో మే 31 ఉద్యమ శిక్షణా తరగతులు విజయవంతంగా నిర్వహించడం జరిగింది. జిల్లా సహాధ్యక్షులు కందల శ్రీదేవి ఆధ్వర్యంలో ప్రారంభ సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్క వెంకటేశ్వర్లు గారు హాజరై ప్రారంభోపన్యాసం చేశారు.

యుటియఫ్ కార్యకర్తలు సామాజిక, రాజకీయ పరిణామాల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఉపాధ్యాయులు, సమాజం, అధికారుల దగ్గర ఎలా ప్రవర్తించాలో, వారితో ఎంత సమన్వయంతో వ్యవహరించాలో యూటీయఫ్ కార్యకర్తలు తెలుసుకొని ఉండాలని పేర్కొన్నారు.

రాష్ట్ర కార్యదర్శి ఎస్ ఎస్ నాయుడు సందేశం ఇస్తూ శిక్షణా తరగతుల ఆవశ్యకత, ఉద్యమ చరిత్ర, పరిణామ క్రమం యూటీయఫ్ కార్యకర్తలకు అత్యంత ప్రాధాన్యతాంశాలని, ఆ రకంగా శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల రెడ్డి, జిల్లా అధ్యక్షులు జిజె రాజశేఖర్ జిల్లా గౌరవ అధ్యక్షులు శేఖర్, జిల్లా కోశాధికారి పత్తిపాటి రమేష్ నాయుడు లు సందేశాలు ఇవ్వడం జరిగింది. శిక్షణా తరగతులు మొదటి భాగంలో యూటీయఫ్ ఉద్యమ చరిత్రను దాసరి మునెయ్య వివరించారు.

అనంతరం రెండో సెక్షన్లో భాగంగా జిల్లా అధ్యక్షులు జి.జే. రాజశేఖర్ గారు యుటియఫ్ పని పద్ధతులు గురించి వివరించారు. మధ్యాహ్న భోజనం అనంతరం వర్తమాన ఆర్థిక రాజకీయ అంశాలు - ఉపాధ్యాయుల పాత్ర అనే అంశం మీద యుటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు దేవరాల నిర్మల వివరించడం జరిగింది.

అనంతరం రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సంఘ నిర్మాణాలు, రాష్ట్ర, జిల్లా సంఘాల సమన్వయం, మండలాల సమన్వయం, ఉపాధ్యాయుల సమన్వయం గురించి వివరించడం జరిగింది. సాయంత్రం తేనేటి విందుతో శిక్షణా కార్యక్రమాలు ముగించడం జరిగింది.

# ప్రభుత్వ ఉత్తర్వులు

**యుటియఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులకు ఆన్‌డ్యూటీ మంజూరు ఉత్తర్వులు**

**GOVERNMENT OF ANDHRA PRADESH**

**ABSTRACT**

General Administration (Services Welfare) Department - A.P Civil Services Joint Staff Council (State Level) - Sanction of Other Duty facility to the President and General Secretary, A.P. United Teachers' Federation / Principal Office Bearers for the period from 02.04.2023 to 31.12.2023 for the calendar year 2023 - Orders - lssued.

**GENERAL ADMIN ISTRATION (SERVICES WELFARE) DEPARTMENT**

**G.O.Rt.No.859** **Dated: 04. 05.2023**

**Read the following:-**

1. G.O.Ms.No.391,G.A (SW)Dept.,Dated :04.06. 1 990 read with G.O.Rt.No.21 38, G.A(SW) Dept., Dated:04-06-1 990.
2. G.O.Ms. No.202, G.A(SW) Dept., Dated:04.05. 1 999.
3. Representation Dated : 1 0.0 4.2023 of the President / General Secretary of A.P. United Teachers' Federation.

***

**ORDER:-**

ln pursuance of the orders issued in the G.O. 1tt read above, Government have issued orders restoring deputation facility to the office bearers of the Members of Service Associations duly withdrawing managerial subsidy of Rs.10,0001 per annum on full time basis by keeping the post held by the office bearer nominated on the A.P.C.S.J.S.C. vacancy and allowing him/ them to draw the pay and allowances from his/ their parent department.

2. In pursuance of the orders issued in the G.O. 2nd read above, Government have framed certain Rules to the Constitution of the Andhra Pradesh Civil Services Joint Staff Council (State Level) and accordingly, every year Government have reconstituting Andhra Pradesh Civil Services Joint Staff Council (State Level).
3. ln the reference 3'd read above, the President and General Secretary, A.P. United Teachers' Federation have submitted that elections were conducted on 02.04.2023 at Vijayawada to their association under the supervision of sri G. Prabhakara Varma, Election officer and declared sri N. Venkateswarlu as state President and sri K.s.s. Prasad, as state General secretary A.P. United Teachers, Federation and the term of their office is one year from date of conducting elections i.e. 02.04.2023 to 01.04.2024. Hence, the President & General secretary of A.P. United Teachers' Federation have requested to sanction other Duty (OD) facility to them from 02.04.2023 lo 01.04.2024.
4. Government, after careful examination of the matter, hereby accord sanction, other Duty" facility to Sri N. Venkateswarlu, President and sri K.S.S. Prasad, General secretary of A.P. United Teachers' Federation/Principal office Bearers for the period from 02.04.2023 lo 31'12.2023, duly keeping the post held by them vacant and allow them to draw pay and allowances from their respective parent Department.
5. The commissioner of School Education, A.P., Vijayawada shall take further necessary action accordingly.

**(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF A.P.)**

**DR. POLA BHASKAR**

SECRETARY TO GOVERNEMNT (SERVICES &HRM) (FAC)

***

**నూతన జిల్లా హెడ్ క్వార్టర్స్‌కు 16% హెచ్ఆర్ఏ వర్తింపు ఉత్తర్వులు**

**GOVERNMENT OF ANDHRA PRADESH**

**ABSTRACT**

Allowances - House Rent Allowance - Enhancement of the Rate of HRA from 12% to 16% in the District headquarters of Parvathipuram, Paderu, Anakapalli, Amalapuram, Bhimavaram, Bapatla, Narsaraopeta, Puttaparthy and Rayachoty - Orders - Issued.

**FINANCE (PC-TA) DEPARTMENT**

**G.O.Ms.No. 69** **Dated: 09.05.2023.**

**Read the following:-**

1. G.O.Ms.No.27, Fin.(PC-TA) Department, dated 20.02.2022
2. Final Gazette Notifications: G-15 to G-40, dated: 03.04.2022, relating to the restructuring of districts in Andhra Pradesh.
3. CMP No.4882/Addl. Secy (MR)/2022, dated 07.10.2022 along with the representations of the Employees Associations.

**O RD ER:**

In the reference 1s1 read above, orders were issued revising the rates of House Rent Allowance (HRA) in supersession of the orders issued at para 8 of GO Ms No.1 Fin (PC-TA) Department dated 17.01 .2022.

2. In the reference 2nd read above, the Government have issued the final Gazette Notifications relating to the restructunng of the existing Districts & Revenue Divisions in the State, & inter-alia Parvathipuram, Paderu, Amalapuram, Bhimavaram, Bapatla, Narsaraopeta. Puttaparthy and Rayachoty have become the District headquarters of restructured districts.

3. The aforementioned District headquarters do not fullfill the population parameters stipulated for sanction of HRA@ 16%, & the HRA is allowed @ 12% in PRC 2022.
4. In the reference 3rd read above, the Employees working in the aforementioned District headquarters have requested to extend the HRA @ 16% to all the District headquarters in the State, in relaxation of the stipulated population parameters, on the analogy of the (13) erstwhile District headquarters.
5. Government, after careful examination of the matter, hereby order to enhance the House Rent Allowance (HRA) from the existing 12% to 16% in respect of the District headquarters of Parvathipuram, Paderu, Amalapuram, Bhimavaram, Bapatla, Narsaropeta, Puttaparthy & Rayachoty.
6. These orders shall be applicable with prospective effect from 01 .06.2023.
7 All other terms & conditions relating to House Rent Allowance (HRA) mentioned in the reference 1st read above shall remain applicable
8. Necessary amendments to the AP Public Employment (House Rent Allowance) Rules, 1988 shall be issued separately.
9. This order is available online and can be accessed at http://apegazette.cgg.gov in.

**(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF A.P.)**

**SHAMSHER SINGH RAWAT**

SPECIAL CHIEF SECRETARY TO GOVERNMENT

***

## మెడికల్ రీయింబర్స్‌మెంట్ సౌకర్యం ది.31.03.2024 వరకు కొనసాగింపు ఉత్తర్వులు

**GOVERNMENT OF ANDHRA PRADESH**

**ABSTRACT**

Health, Medical & Family Welfare Department - Medical Reimbursement Scheme under APIMA Rules, 1972 - Further extension of Medical Reimbursement Scheme from 01.04.2023 to 31.03.2024 to the employees and pensioners in parallel with Employee Health Scheme, duly following the comprehensive guidelines issued in the G.O.Rt.No.345, HM&FW (1.1) Department, dated:21.08.2018 - Orders - Issued.

**HEALTH MEDICAL AND FAMILY WELFARE {1.1) DEPARTMENT**

**G.O.Rt.No.341** **Dated.10.05.2023**

**Read the following:**

1. G.O.Rt.No.345, HM&FW(I.1) Department, Dated:21.08.2018.
2. G.O.Rt.No.168, HM&FW(l.l)Department, Dated: 14-03-2019
3. G.O.Rt.No.482, HM&FW(l. l)Department, Dated: 25-09-2019.
4. G.O.Rt.No.321, HM&FW(l. l)Department, Dated: 16-07-2020.
5. G.O.Rt.No.17, HM&FW(I. l)Department, Dated: 11.01.2021.
6. G.O.Rt.No.192, HM&FW(I. l)Department, Dated: 21.03.2022.
7. G.O.Rt.No. 776, HM&FW (I.l)Department, Dated: 11.10.2022.
8. Representation of all the employees Associations.

***

**ORDER:**

In the G.O. 7th read above, Government have issued orders for extending the Medical Reimbursement Scheme under APIMA Rules, 1972 from 01.08.2022 to 31.03.2023 to the employees and pensioners in parallel with Employee Health Scheme, duly following the comprehensive guidelines issued in G.O.Rt.No.345, HM&FW(I.1) Department, Dated:21.08.2018 and requested the Chief Executive Officer, Dr. YSR Aarogyasri Health Care Trust to put in place all required mechanisms to ensure hassle -free access to Employee Health Scheme for employees and pensioners.

2. Government after examination of the matter, hereby extend the medical reimbursement scheme for a further period from 01-04-2023 to 31-03-2024 to the employees and pensioners in parallel with Employee Health Scheme (EHS) duly following the comprehensive guidelines issued in the G.O. 1st read above.
3. The Chief Executive Officer, Dr.YSRAarogyasri Health Care Trust, AP, ty,angalagiri, Guntur District shall take further necessary action in the matter.
4. This order issues with the concurrence of the Finance (FMU, HM&FW) Department vide their U.O.No.FIN0l-FMU0PC(HMFl)/65/2022-FMU-HMFW, dt.09.05.2023.

**(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF A.P.)**

**M.T.KRISHNA BABU**

SPECIAL CHIEF SECRETARY TO GOVERNMENT

***

## ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ బలోపేతానికి మరికొన్ని నిర్ణయాలతో ఉత్తర్వులు

**GOVERNMENT OF ANDHRA PRADESH**

**ABSTRACT**

Health, M dlcal & Famlly W !fare D partment - Strengthening of Employees Health Schem -Orders - Issued.

**HEALTH, MEDICAL & FAMILY WELFARE (1.1) DEPARTMENT**

**G.O.Rt.No. 353** **Dated; 12.05.2023**

**Read the followlna:**

1. G.O.Rt No. 79, HM&FW(M2) Department, Dated.21.01.2014.
2. G.O.Rt No.150, HM&FW(l.1) Department, Dated.04.12.2014.
3. G.O.Rt No.345, HM&FW(l.1 ) Deptt, Dated.21.08.2018.
4. From the CEO, Dr.YSR Aarogyasrl Health Care Trust, Mangalagiri, e_file No.2042551, dt.11.04.2023.

***

**ORDER:**

During the meeting convened by the Chief Secretary to Government on 14.03.2023 with the Employees Associations, certain requests were put forth for Strengthening of

Employees Health Scheme. Accordingly, the CEO, Dr.YSR Aarogyasri Health Care Trust has furnished the proposals in the ref 4th read above.

2. After careful examination of the matter and keeping in view of the request made by the Employees Associations, Government hereby issue the following orders:

(i) 25 procedures under EHS having package prices above 2 lakhs will be permitted under Medical Reimbursement also with the same package price as upper ceiling, as an exception to G.O.Rt.No.79, HM & FW (M2) department, dated:21.01.2014 (the details of 25 Procedures are appended as Annexure-A to this order).

(ii) Permitted to start Outpatient services for chronic ailments at all 26 Districts in addition to the existing 14 centres in Teaching hospitals/ Area Hospitals or District Hospitals with an initial set up cost not exceeding Rs.2 lakhs from the available EHS funds.

(iii) Dispensary system will be provided for EHS beneficiaries by setting up *clinics* at AHs for consultation, diagnostics, medicines and referral system to higher centres.

(iv) Government hereby permit the following package rates for 4 Dental procedures:

| Sl. No. | Procedure | Present Package Rate (Rs.) | New Package Rate (Rs.) |
|---|---|---|---|
| 1 | Metal Ceramic Crown | 1,392 | 1,500 |
| 2 | Flap Suraerv | 6,710 | 8,700 |
| 3 | Complete Denture | 6,710 | 10,000 |
| 4 | Orthodontic Treatment (Fixed Braces) | 12,935 | 15,000 |

(v) The deleted 204 procedures under Medlcal Reimbursement Scheme shall be continued with EHS package rates as the celling In supercesslon of orders Issued in G.O. Rt.No. 345, HM & FW (I.1) department, dated.21.08.2018.

3 The Chief Executive Officer Dr.YSR Aarogyasrl Health Care Tru5t, AP, M·a ngalagiri, Guntur District shall' take further necessary action in the matter.

4. This order Issues with the concurrence of the Finance (FMU, HM&FW) Department vide th Ir U.O.No. FIN01 - FMU0BES(HMF2)/ 1 l / 2023-FMU-HMFW, dt.0 .05.2023.

**(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF A.P.)**

**M.T.KRISHNA BABU**

SPECIAL CHIEF SECRETARY TO GOVERNMENT

***

**ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయుల, ఉపాధ్యాయుల బదిలీ ఉత్తర్వులు**

**GOVERNMENT OF ANDHRA PRADESH**

**ABSTRACT**

Public Services - Tribal Welfare Deparlment - Transfers and Postings of Principals/ Teachers/ Junior Lecturers /Head Masters Gr-II and all categories of teachers working in the Tribal Welfare Department and Andhra Pradesh Tribal Welfare Residential Educational Institutions Society - Comprehensive orders - Issued.

**SOCIAL WELFARE (TW.EDN.I DEPARTMENT**

**G.O.Ms.No.33** **Dated: 21.O5.2O23**

**Read the following:-**

1. G.O.Ms.No.1l6, Fin. (HR.I-PLG & Policy) Deptt, dt: 07.06.2O22.
2. G.O.Ms.No.122, Fin. (HR.I-PLG & Policy) Deptt, dt: 16.06.2022.
3. G.O.Ms.No.71, Fin. (HR.I-PLG & Policy) Deptt, dt:17.05.2023.
4. Proposal received from the Director of Tribal Welfare, Andhra Pradesh, Vijayawada in e-file No. 1257454.

***

**ORDER:**

In the G.O.3rd read above, the Government of Andhra Pradesh have issued orders relaxing the ban on transfer of employees imposed in the G.O. lst and 2"d read above for the period from 22od May' 2023 to 31st May' 2023 to ensure right placement of employees to secure optimum productivity and commitment to furt-herance of Government's development objectives.

2. In the reference 46 read above, the Director of Tribal Welfare, Andhra Pradesh, Vijayawada and the A.P.Tribal Welfare Residential Educational Institutions Society have submitted proposals to take up the transfers of Principals/ Junior Lecturers/ Headmasters Gr-II and all categories of teachers working in Colleges and Schools of Tribal Welfare Department.

4. The ban on transfers of Tribal Welfare Teachers stands relaxed from 22od May' 2023 to 31st May' 2023. The ban on transfers shall come into force with effect from 01.06.2023.

5. This orders issues with the concurrence of the Finance Department vide e-frle No.2O86293, dated 21.O5.2023.

**(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF A.P.)**

**KANTILITL DANDE**

SE1CRETARY TO GOVERNMENT

***

## ఉపాధ్యాయుల బదిలీ ఉత్తర్వులు

**GOVERNMENTOFANDHRAPRADESH**

**ABSTRACT**

School Education - Ensuring of subject teachers in the Pre-High School, High Schools & High School Plus and the required number of teachers in Foundational Schools, Foundational School Plus - The Andhra Pradesh Teachers (Regulation of transfers) Rules - Orders - Issued.

**SCHOOLEDUCATION (SERVICES.II) DEPARTMENT**

**G.O.Ms.No.47** **Dated: 22.05.2023**

**Read the following:**

1) A.P Education Act, 1982 (Act 1 of 1982).
2) G.O.Ms.No.117, S.E.(Ser.II) Dept., Dt: 10.06.2022
3) G.O.Ms.No. 128, S.E.(Ser.II) Dept., Dt:13.07.2022
4) From the CSE, e-file No.ESE02-14/l 1/2022-EST4-CSE.

***

**ORDER:**

In order to ensure subject teachers in the Pre-High School, High Schools & High School Plus and the required number of teachers in Foundational Schools, Foundational School Plus, and to facilitate and regulate the transfers of Headmasters, Gr.II and teachers working in Government/ZPP/MPP schools in Andhra Pradesh School Educational Service and the Andhra Pradesh School Education Subordinate Service, the Government have decided to issue rules relating to transfers.

2. The Commissioner of School Education, A.P. shall take action to call for the applications for transfer of teachers through Online and conduct Web counselling duly obtaining the options. The Commissioner of School Education, A.P shall give detailed instructions along with a schedule which will lay out all the details including the time frame for submission of applications, verification of points and related documents, exercising of options, redressal of grievances, issue of transfer orders etc. in accordance with these rules. The Commissioner of School Education, A.P shall also take steps to conduct web based counselling duly inviting the applications from Headmaster (Gr.II)/Teachers through online.

3. The Child Info data as on 31.08.2022 (which was the basis for reapportionment process undertaken and completed) shall be taken as basis for assessment of required teacher posts in a school. The Commissioner of School Education, A.P is the competent authority to issue any clarifications from time to time if any.

4. The Commissioner of School Education, A.P. shall also take up transfers in the District Institution of Educational Training (DIET) along with teacher transfers.

5. For the teachers working under Tribal Welfare Department, separate rules shall be issued by the Department of Tribal Welfare.

6. For the teachers working under Municipal Administration and Urban Development (MA&UD) Dept., separate rules shall be issued in due course by the School Education Department which will be subject to the outcome of the W.P.No.10058 of 2023 and batch.

7. This order issues with the concurrence of Finance (HR-I) Dept., vide their U.O. No: HROPDPP (TRPO)/217 /2022, (Computer No.1872156) Dated: 19.10.2022.

The following notification will be published in the Andhra Pradesh Gazette.

**NOTIFICATION**

8. In exercise of the powers conferred by Sections 78 and 99 of A.P.Education Act 1982 (Act 1 of 1982) and under Article 309 of the Constitution of India, and in supersession of all the earlier notifications, Rules and guidelines on transfer of teachers, the Government of Andhra Pradesh hereby makes the following General Rules, regulating the transfers of the categories of Headmasters Gr.II, School Assistants and Secondary Grade Teachers and their equivalent categories in the A.P.School Education Service and the A.P.School Education Sub-ordinate Service working in the Government/ZPP/MPP schools in the State.

**A.P.Teachers (Regulation of Transfers) Rules**

**1. Short Title and Applicability**

i. These rules may be called the Andhra Pradesh Teachers (Regulation of Transfers) Rules.

ii. These rules shall apply to Headmaster (Gr.II) in Andhra Pradesh School Education Service and School Assistants / Secondary Grade Teachers and other equivalent categories in Andhra Pradesh School Education Subordinate Service, hereinafter the School Assistants / Secondary Grade Teachers and other equivalent categories referred to as Teacher in these Rules.

iii. These rules shall come into force with immediate effect.

**2. Criteria for Transfers**

i. The following categories of Headmaster (Gr.11)/Teachers in the Government/ZPP/MPP shall be transferred.

a) Those Headmasters (Gr-II) who have completed 5 Academic years of service in a particular school as on the date of closure of Academic Year 2022-2023 shall be transferred compulsorily.

b) Those Teachers other than Headmasters (Gr.II) who have completed 8 Academic Years of service as on the date of closure of Academic Year 2022-2023 shall be transferred compulsorily.

**Note:** For a & b, more than half of the Academic Year shall be considered as a complete year for this purpose and less than half shall not be considered i.e., who joined before 18.11.2018 in case of Headmasters (Gr.II), and 18.11.2015 in case of Teachers).

c) There shall be NO minimum service required for applying for request transfer.

d) Provided that those who are going to retire on or before 31.05.2025 (within 2 years) shall not be transferred until and unless the incumbent requests for such transfer.

ii. Criteria for identification of teachers being shifted on re-apportionment as regards surplus posts and teacher deficit schools shall be in accordance with G.O.Ms.No.117 & 128.

**Note:** (1) The service of the aided teachers shall be taken into consideration from the date of joining in government/ local bodies school.

